# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం | 02, మే, 2025 | పేజీలు : 08


## ఎన్‌టిపిసి ప్లాంటులో ఘనంగా మే డే వేడుకలు

### ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ చందన్ కుమార్ సమంత

**ప్రజాపక్షం/గోదావరిఖని :** పని ప్రదేశాల్లో భద్రత పరికరాలను ఉపయోగించి పనిచేయడం ఎంత ముఖ్యమో, తమకు కల్పించిన హక్కుల గురించి తెలుసుకోవాల్సిన బాధ్యత, అవగాహన పెంపొందించుకోవడం కార్మికులకు చాలా ముఖ్యమని ఎన్‌టిపిసి రామగుండంతెలంగాణ ప్రాజెక్టుల ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ చందన్ కుమార్ సమంత అన్నారు. గురువారం రామగుండంలోని పవర్ స్టేషన్ లోపల మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జెండా ఎగురవేశారు. కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. నిత్యం శ్రమిస్తూ సంస్థ కోసం పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు, కాంట్రాక్టర్లు, అందరిని ఆయన అభినందిస్తూ మే డే శుభాకాంక్షలు తెలిపారు. వారికి కృతజ్ఞతలు తెలిపారు. సామరస్యపూర్వక పని వాతావరణాన్ని సృష్టించడంలో యూనియన్లు, సంఘాలు అందించిన మద్ధతును కూడ ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా కార్మికులు అందిస్తున్న సహకారాన్ని అందరూ గుర్తించాలని కోరుతూ సెంట్రల్ ఎన్‌బిసి సభ్యుడు బాబర్‌సలీంపాషా కూడ అభినందించారు. ఈ కార్యక్రమంలో జీఎం(ఒఅండ్‌ఎం) అలోక్‌కుమార్ త్రిపాఠి, జీఎం(ఆపరేషన్స్) కెసి.సింఘూరాయ్, హెచ్‌ఆర్ హెడ్ బిజోయ్‌కుమార్ సిక్దర్, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.



# 139 సంవత్సరాలు గడిచిన

# కార్మికుల బతుకులు మారడం లేదు




**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** 139 సంవత్సరాలు గడిచినా కార్మికుల బతుకులు మారడం లేదని, 8గంటల పని విధానం అమలు కావడం లేదని, ప్రభుత్వ రంగ సంస్థలలో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ అని కార్మికులను దోపిడి చేస్తున్నారని, అందరూ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు అన్నారు. గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ ఏఐటియూసి కార్మిక భవన్‌లో ఏఐటియూసి జిల్లా అధ్యక్షులు అజ్జ వేణు అధ్యక్షతన 139వ మే డే కార్యక్రమాన్ని జెండాను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆహ్వానితులుగా రిటైర్డ్ లేబర్ ఆఫీసర్ నాయకులు నల్ల చంద్రమౌళి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రభుత్వ రంగ సంస్థలైన దేవస్థానం, మున్సిపల్, గ్రామపంచాయతీ, అంగన్వాడీ,మిషన్ భగీరథ, రెండవ ఏఎన్‌ఎంలను, ఎన్‌హెచ్‌ఎంలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,పవర్‌లూ, బీడి రంగ కార్మికులు, మధ్యాహ్నం భోజనం కార్మికులు, మిషన్ భగీరథ కార్మికులకు కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, ఆటో కార్మికులకు మేనిఫెస్టోలో చెప్పిన విధంగా 18వేలు, పెంచిన పెన్షన్లు ఇవ్వాలని, రైతులు, రైతు కూలీలకు ఎరువులు, క్రిమిసంహారకాలు సబ్సిడిపై ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు మాట్లాడుతూ ఉపాధి హామీకార్మికులకు 200 రోజులు పని కల్పించాలని, కనీస కూలీ 600 ఇవ్వాలని, ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేయాలని, హామాలీ, సివిల్ సప్లై హామాలీ, డ్రైవర్,బీడి రంగ సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీడి సంఘం అధ్యక్షురాలు కే. వి. అనసూయ, మధ్యాహ్నం భోజన పథకం అధ్యక్షులు మీసం లక్ష్మణ్, నాయకులు దుంద్రపెల్లి రవీందర్, కుర్ర రాజేష్, ఎల్ల సత్తమ్మ, సుంకనపెల్లి శాంత, ఊసకోయల లక్ష్మి, గాజుల రాధ, కోడం ప్రమీల, గాజుల లింగం, కొంక విజయ్, తన్నీరు రామస్వామి, పెరిక మణితేజ తదితరులు పాల్గొన్నారు.

**ముస్తాబాద్**

ముస్తాబాద్ మండలం సిఐటియూ గ్రామపంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో ప్రపంచ కార్మికుల మేడే దినోత్సవం వేడుకలు ముస్తాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్మికుల మండల అధ్యక్షుడు లోకిని శ్రీనివాస్ కార్మికులందరికి 139వ మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో కార్మికుల హక్కులను కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని బలవంతంగా రుద్దాలని చూస్తుందని మండిపడ్డారు. దేశవ్యాప్తంగా కార్మిక సమస్యలను పక్కనపెట్టి వారి హక్కులను కాలరాస్తున్నారని, 8గంటల పని దినాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీనివాస్, ఉపాధ్యాక్షులు పాల్లాంటి బాబు, కార్యదర్శి లచ్చిగారి రమేష్, గ్రామ పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.






## కొనుగోలు చేసిన ధాన్యాన్ని

# 24గంటల్లో తరలించాలి

### ✻ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్.

**ప్రజాపక్షం / మల్లాపూర్ :** కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా నాణ్యత ప్రమాణాలకు లోబడి ధాన్యాన్ని కొనుగోలు చేసి 24గంటల్లోనే మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులకు సూచించారు. ఈ మేరకు మండలంలోని రాఘవపేట గ్రామంలో ముత్యంపేట పిఎసిఎస్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో గురువారం పరిశీలించారు. రైతుల యొక్క వివరాలను ట్యాబ్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, లారీల ట్రక్ షీట్లను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని అన్నారు. సెంటర్లలో తప్పనిసరిగా ధాన్యం శుద్ధిపరిచే యంత్రాలను అందుబాటులో ఉంచాలని, రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని నిర్వాహకులను ఆదేశించారు. ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున హామాలీలు ఉదయం, సాయంత్రం వేళ సమయంలో మాత్రమే పనులు చేయాలని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కలెక్టర్ వెంట డిఆర్‌డివో రఘు వరన్, ఆర్డీవో శ్రీనివాస్, తహశీల్దార్ వీర్‌సింగ్, మెట్‌పల్లి సహకార సంఘం అధికారి శ్రీనివాస్, పిఎసిఎస్ సీఈవో రమేష్ తదితరులు ఉన్నారు.

## సివిల్ సర్వీసెస్ పరీక్షకు

# మైనారిటీలకు ఉచిత శిక్షణ

జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి

5 లో

# హక్కులపై కాంట్రాక్టు కార్మికులకు అవగాహన



**ప్రజాపక్షం/గోదావరిఖని :** ఎన్‌టిపిసి రామగుండంతెలంగాణ ప్రాజెక్టుల పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు గురువారం ఎన్‌టిపిసిలోని ఈడీసీ మిలినీయం హాల్‌లో వారికి కల్పిస్తున్న హక్కుల గురించి అధికారులు అవగాహన కల్పించారు. అంతర్జాతీయ మే డే దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్‌టిపిసి సంస్థలో విజిలెన్స్, సమగ్రత, నైతిక పాలనను ప్రోత్సహించేందుకుగాను విజిలెన్స్ విభాగం ఆధ్వర్యంలో కార్మిక హక్కుల దినోత్సవాన్ని ప్రత్యేకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎజీఎం(విజిలెన్స్) సుధాకర్ భోగరాజు అధ్యక్షత వహించగా, ఎజీఎం(ప్రాజెక్టు నిర్మాణం) బినోయ్ జోస్, ఎజీఎం(ఆపరేషన్స్) కె.లింగయ్య, ఎజీఎం(సిహెచ్‌పి) టి.శ్రీనివాస్, ఎజీఎం(టిఎండి) విజయ్‌కుమార్, సీనియర్ మేనేజర్(హెచ్‌ఆర్)లు ఆదేశ్‌కుమార్‌పాండే, దీపక్ కుమార్ పాఠక్, డిప్యూటి మేనేజర్(హెచ్‌ఆర్) అభిషేక్‌కుమార్‌లతోపాటు పలువురు సీనియర్ అధికారులు, వివిధ విభాగాల కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు కార్మిక హక్కుల దినోత్సవం ప్రాముఖ్యత, వారికి అందుబాటులో ఉన్న చట్టపరమైన హక్కుల గురించి అవగాహన కల్పించారు. కనీస వేతనాలు, ప్రావిడెంట్ ఫండ్, ఉద్యోగుల రాష్ట్ర బీమా(ఈఎస్‌ఐ), ప్రసూతి ప్రయోజనాలు, సమాన వేతనం, ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాలు వంటి కీలకమైన కార్మిక చట్టాల గురిం చి సమగ్రంగా పూర్తి సమాచారాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

# ఘనంగా మేడే ఉత్సవాలు



**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** ప్రపంచ కార్మిక దినోత్సవ మేడే ఉత్సవాలను సిఐటియు ఇల్లం దకుంట మండల కమిటీ ఆద్వర్యంలో మల్యాల, శ్రీరాముల పల్లి, వంతడుపుల, ఇల్లం దకుంట గ్రామాల్లో ఘనంగా నిర్వహిం చారు. ఎర్రజెండాలు ఆవిష్కరించారు. అనుబంధ సంఘాలైన హమాలీ కార్మిక సంఘం, భవన నిర్మాణ కార్మిక సంఘం, గ్రామ పంచాయతీ కార్మిక సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాలు పాల్గొన్నారు. సిఐటియు జిల్లా నాయకులు చేల్పూరి రాము మాట్లాడుతూ కార్మిక దినో త్సవ నేపధ్యాన్ని వివరించారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల సహాయ కార్యదర్శి తిప్పరపోయిన శ్రీకాంత్, సంతోష్, వ్యవసాయ కార్మిక సంఘం, నాయకులు రమేష్, గురు కుంట్ల కట్టస్వామి, రాజేందర్, భవన నిర్మాణ కార్మిక సంఘం జమ్మకం వెంకన్న, రావుల ఎల్లయ్య, కార్మికులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చిగురుమామిడి :** చిగురుమా మి డి మండల పరిధిలోని అన్ని గ్రామాలలో కా ర్మికులు కర్షకులు మేడే వేడుకలను ఘనంగా నిర్వహి ంచారు. చిగురుమామిడి మండల కేం ద్రంలో గురువారం ముస్కు రాజిరెడ్డి స్మారక భవనంలో సిపిఐ మండల కార్యదర్శి నాగెపల్లి లక్ష్మారెడ్డి ఆద్వర్యంలో పతాకావిష్కరణ చేశా రు. స్వీట్లు పంపిణీ చేశారు. మేడే నేపధ్యాన్ని కార్మిక సంఘాలకు వివరించారు. తాపీ కార్మిక సంఘం, హౌస్ పెయింటింగ్ కార్మిక సంఘం, లేబర్ సంఘం తదితర సంఘాల కార్మికులు ఉత్సవాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గూడెం లక్ష్మి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు రాజయ్య, సిపిఐ మాజీ మండల కార్యదర్శి తేరాల సత్యనారాయణ, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి అల్లెపు జంప య్య, గ్రామశాఖ సహాయ కార్యదర్శి అనుమో జు జనార్దన్, సిపిఐ నాయకులు ఎం.పోశయ్య, బెజ్జంకి వెంకటయ్య తదితరులున్నారు.

# జనగణనలో కుల గణన చరిత్రాత్మక నిర్ణయం

### బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింగోజు శ్రీనివాస్



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** దేశవ్యాప్తంగా కుల గణనపై కేంద్ర ప్రభుత్వం రాబోయే జనాభా లెక్కలతో పాటు కులగణన నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షణీయమని బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింగోజు శ్రీనివాస్ అన్నారు. గురువారం బిసి యువజన సంఘం ఆధ్వ ర్యంలో తెలంగాణ చౌక్‌లో ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా శ్రీని వాస్ మా ట్లాడుతూ కులగణనలో జనగణన చేపడతా మని ప్రకటించిన ప్రధాని నరేంద్రమోడీకి ప్రత్యేక కృత జ్ఞతలు తెలి యజేశారు. కులగణన చేపట్టడం వల్ల దేశ వ్యాప్తంగా ఉన్న ఓబిసిలకు విద్యా, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక రంగా లలో న్యాయం జరుగుతుందని, వారి వాటా వారికి దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిగుర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ కుల గణన చేపడతామని ప్రకటించడం పట్ల బిసి సంఘాలు, కుల సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయ న్నారు. బిసి మహిళా సంక్షేమ సంఘం జిల్లా కార్యని ర్వాహక అధ్యక్షురాలు గున్నాల గన్నాంబ, యువజన సంఘం నగర అధ్యక్షుడు అనుమాస నితిన్, మండల అధ్యక్షుడు బెల్లం నరేందర్, కార్యదర్శి మహేష్, బిసి సంఘం నాయకులు తదితరులున్నారు.

# సామాజిక, ఆర్థిక హక్కుల కోసం పోరాడుదాం



### కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేష్

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** పూలే అంబేద్కర్ పోరాట స్ఫూర్తితో సామాజిక ఆర్థిక హక్కుల కోసం పోరాడాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవి పిఎస్) కరీంనగర్ జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేష్, న్యాయవాది జనగామ నర్సింగ్ అన్నారు. కరీంనగర్ లోని కళాశాల వసతి గృహంలో పూలే, అంబేద్కర్ జీవితం కుల వివవక్షపై ప్రత్యక్ష, ప్రతిఘటన పోరాటా లపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడు తూ మహాత్మ జ్యోతిరావు పూలే బాల్య వివా హాలకు వ్యతిరేకంగా పోరాటం చేశాడని, ఆయన స్ఫూర్తితో సమా జంలో ఉన్న ప్రతి పౌరుడు కుల వివ క్షకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. బాబా సాహెబ్ అంబేద్కర్ సామాజిక న్యాయం కోసం కుల వివక్షకు వ్యతిరేకంగా భారత రాజ్యాంగాన్ని రూపొం దించారన్నారు. పాలక వర్గాలు వివక్షతను అరికట్ట డంలో విఫలమవుతున్నారన్నారు. అంబేద్కర్ పోరాట స్ఫూర్తితో నేడు సమాజంలో ఉన్న అసమానతలకు వ్యతి రేకంగా సామాజిక వివక్షకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కెవిపిఎస్ జిల్లా అధ్య క్షుడు కొంపెల్లి సాగర్, నగర కార్యదర్శి గాజుల కనక రాజు,న్యాయవాది తాంద్ర భూమేష్, విద్యార్థులున్నారు.

# కులగణనకు కేంద్ర క్యాబినెట్ నిర్ణయం హర్షణీయం



**ప్రజాపక్షం/కరీంనగర్‌ప్రతినిధి :** దేశవ్యాప్తంగా జనగ ణనతో పాటు సమగ్రకుల గణన చేపట్టాలని కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం హర్షనీయమని బిసి సంఘాలు స్వాగతించాయి. ఈ మేరకు బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఆధ్వ ర్యంలో తెలంగాణ చౌక్‌లో ప్రధాని నరేంద్రమోదీ, హోంశాఖ సహాయ మంత్రి బండిసంజయ్, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్ పాల్గొని మాట్లా డారు. గత కొన్ని సంవత్సరాలుగా బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు శ్రీజాజుల శ్రీనివాస్ గౌడ్ విశ్రాంతి లేకుండా నిర్విరామంగా చేసిన ఉద్యమ ఫలి తమే ఈ విజయమన్నారు. ఏప్రిల్ రెండవ తారీఖున ఢిల్లీ కేంద్రంగా జంతర్ మంతర్‌లో దాదాపు 2 వేల మంది బిసి శ్రేణులతో జాజుల శ్రీను నేతృత్వంలో విజయవం తంగా జరిగిన బిసి పోరు గర్జన ఫలితమే ఈ రోజు కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయమని, ఈ విజయా నికి సహకరించిన అన్ని బిసి సంఘాలు, అనుబంధ , కుల సంఘాలకు ధన్యవాదాలు తెలిపారు. బిసిల వాటా దక్కేంత వరకు ఉద్యమం కొనసాగుతూనే ఉండాల న్నారు. కార్యక్రమంలో బిసి సంఘం సీనియర్ నాయ కులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, బిసి యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్, బిసి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దుంపట్టపల్లి మురళి, విద్యార్థి సంఘం ఉపాధ్యక్షులు బియ్యాని తిరుపతి, బిసి విద్యార్థి సంఘం పట్టణ కార్యదర్శి కుసుంబ ఆదర్శ్, గుమ్మడి శ్రీనివాస్, ప్రసాద్‌తో పాటు బిసి సంక్షేమ, అను బంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# అమరవీరుల స్ఫూర్తితో పోరాడుదాం

### సిపిఎం మండల కార్యదర్శి శీలం అశోక్



**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట సిపిఎం మం డల కమిటీ ఆద్వర్యంలో 139వ మేడే సందర్భంగా పతాకా వి ష్కరణ చేశారు. ఈ సంద ర్భంగా సిపిఎం మండల కా ర్యదర్శి శీలం అశోక్ మేడే నేపధ్యాన్ని వివరి ంచారు. నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసేంతవరకు కార్మికులు ఐక్య ఉద్యమాలు కొనసాగించాలని పిలుపు ని చ్చారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు జక్కు ల రమేష్ యాదవ్, దండిగారి సతీష్, వడ్లూరి కిషోర్‌కుమార్, కన్నంసదానందం, సల్లకుమారు, నాయకులు గిరవేనిరాజు, మదనయ్య తదితరులున్నారు.

# ప్రభుత్వ కృషితో పది ఫలితాల్లో ఘన విజయం

### ఎన్ఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి తాళ్ల సుమంత్



**ప్రజాపక్షం/గంగాధర :** రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అధిక శాతం ఉత్తీర్ణతతో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా విజయాన్ని నమోదు చేశారని ఎన్ఎ స్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల సుమంత్ పేర్కొన్నారు. ప్రభుత్వం విద్యారంగంపై తీసుకున్న సంస్కరణలు, అభివృద్ధి పట్ల చూపిన ప్రత్యేక శ్రద్ధ వల్లనే సాధ్యమైందని తెలి పారు. మన ఊరు మన బడి, ఇంగ్లీష్ మీడియం పరిచయం వంటి పథకాలు విద్యార్థుల విద్యా నాణ్యతను మెరుగుపరిచా యన్నారు. కొన్ని జిల్లాల్లోని ప్రభుత్వ పాఠ శాలలు రాష్ట్ర స్థాయిలో మొదటి పదిలో నిలిచా యన్నారు. ప్రభుత్వ పాఠశాలలు కార్పోరేట్ విద్యకు ప్రత్యామ్నాయంగా నిల బడగలుగుతున్నాయన్నారు.

# దేశంలో తెలంగాణను ఆదర్శంగా నిలిపిన ముఖ్యమంత్రి



**ప్రజాపక్షం/చిగురుమామిడి** కేంద్ర ప్రభుత్వం బిసి కుల గణనకు కేబినెట్ ఆమోది ంచిన నేపధ్యంలో రాహుల్ గాంధీ ఆలోచనతో రాష్ట్రంలో కులగణన చేసి దేశానికి ఆద ర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసంలో పలువురు నేతలు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, వేములవాడ ఎమ్మె ల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో పాటు మాజీ రాష్ట్ర హౌజ్‌ఫెడ్ చైర్మన్ బొమ్మ శ్రీరాం చక్రవర్తి ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

# మహిళా కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన



**ప్రజాపక్షం/కరీంనగర్ :** నగరంలోని 35వ డివిజన్ శ్రీ నగర్ కాలనీలో మహిళా స మాఖ్య భవనానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక మాజీ కార్పొరేటర్ చాడగొండ బుచ్చిరెడ్డి, మహిళా సమాఖ్య సభ్యుల కోరిక మేరకు సు డా నిధులు పది లక్షలు మం జూరు చేసి పనులు ప్రారంభిం చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్లు చాడగొ ండ బుచ్చిరెడ్డి, నేతికుంట యాదయ్య, సరిల్ల ప్రసాద్, పిట్టల శ్రీని వాస్, డిఈ రాజేంద్ర ప్రసాద్, ఏఈ సతీష్, మహిళా సమైఖ్య సం ఘం అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి ,ఆర్పివిజయ,కాలనీవాసులు పాల్గొన్నారు.

# శంకరపట్నం తహసీల్దార్‌గా రమేష్‌బాబు



**ప్రజాపక్షం/శంకరపట్నం :** శంకరపట్నం మండల తహసీ ల్దార్‌గా గట్ల రమేష్‌బాబు గు రువారం ఉద్యోగ బాధ్య తలు స్వీకరించారు. శంకరపట్నం తహసీల్దార్‌గా బాధ్యతలు నిర్వహించిన బత్తుల భా స్కర్‌ను హుజురాబాద్ ఆర్డీవో కార్యాలయా నికి ఉన్నతాధికారులు బదిలీ చేయడంతో జమ్మికుంట మండలంలో తహసీల్దారుగా ఉన్న గట్ల రమేష్‌బాబును శంకరపట్నంకు బదిలీ చేశారు. బాధ్యతలు స్వీకరించిన ఆయనకు అధికారులు, కార్యా లయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

# తల్లిదండ్రుల పిల్లల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

### ఉమ్మడి జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు సురేందర్



**ప్రజాపక్షం/చొప్పదండి :** వేసవి సెలవుల నేపధ్యంలో పిల్ల లు, యు వకులు ఈత నేర్చుకో వడానికి చెరువులు, కాలువల వద్దకు వెళ్లే అవకాశం ఉన్నం దున ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉన్నం దున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా పో లీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు, చొప్పదండి ఎస్సై మామి డాల సురేందర్ సూచించారు. ప్రధానంగా చెరువులు, కుం టలు, బావు ల్లో ఇటువంటి సంఘటనలు వేసవిలో నిత్యం జరుగుతుండ డం విచారకరమన్నారు. తగిన జాగ్రత్తలు లేకపో వడంతో నిర్లక్ష్యం కారణంగా నీటిలో మునిగి పోయి ప్రాణాలు కోల్పోతున్నారని పేర్కొ న్నారు. ఈత రానివారు బావులు, చెరువుల వద్దకు ఒంటరిగా వెళ్ల కూడదన్నారు. తల్లిదండ్రులు అజాగ్రత్త వహించరాదని కోరారు. తగిన జాగ్రత్తలతో పిల్లలను గమనిస్తూ ఈత నేర్పించాలని కోరారు.



## ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవం సురక్షితం

**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో గర్భిణులకు రక్తపరీక్ష, బిపి, బరువు కొలతలను గురువారం పరీక్షిం చారు. ఈ సందర్భంగా ఉదయ్ కిరణ్ మాట్లా డుతూ ప్రభుత్వ ఆస్పత్రిలో గర్భిణులకు ప్రసవం సురక్షితమన్నారు. గర్భిణులు ప్రతి రోజూ ఉదయం నడవాలని, ఆహార, ఆరోగ్య విషయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని, వైద్యులు సూచించిన మందులను వేసుకోవా లని, తద్వారా సురక్షితమైన ప్రసవం జరగ డంతోపాటు పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారన్నారు. సమయానుసారంగా ఆస్ప త్రికి వచ్చి తగిన పరీక్షలు చేయించుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సురేష్‌బాబు, తిరుపతి, ఎఎన్‌ఎంలు అన్నపూర్ణ, నాజీమా, సరోజ, ఆశ వర్కర్లు జ్యోతి, పుష్పలు పాల్గొన్నారు.




## రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు విద్యార్థినులు ఎంపిక

**ప్రజాపక్షం/పాలకుర్తి :** జగిత్యాల జిల్లాలో ఈనెల 2 నుంచి 5వ తేదీ వరకు జరిగే తెలంగాణ రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం బసంత్‌నగ ర్‌లోని ఇండియా మిషన్ సెకండరీ స్కూల్ (ఐఎంఎస్‌ఎస్)కు చెందిన ఏడుగురు విద్యార్థి నిలు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినిలు టి.భువన కృతి, టి.నివృత్తి, ఆర్.మణిచందన, ఎం.సిరి, ప్రియాంక కుమారి, టి.హారిణి, వర్షినిలను గురువారం పాఠశాల ప్రిన్సిపాల్ మహేంద్ర, క్రీడా శిక్షకుడు ఎం.కృష్ణమూర్తిగౌడ్, బసంత్‌న గర్ అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ యాజ మాన్యం, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదం డ్రులు అభినందించారు.

## జిల్లా వైద్యాధికారికి సంఘీభావం

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** విధి నిర్వహ ణలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధి కారి డాక్టర్ జి. అన్న ప్రసన్న కుమారి గోదావ రిఖనిలో ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో తనిఖీ నిర్వ హించి అన్ రిజిస్టర్డ్ అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్ ను గుర్తించి తగిన చర్యలు తీసుకొను చుండగా విధులకు అడ్డుపడడం మరియు వారిపైనే యజమాన్యం వారి ఉద్యోగులచే కేసు పెట్టించడం సమంజసం కాదని, ఈ సంఘటనను ఖండిస్తూ జిల్లా వైద్యవిధాన పరి షత్ ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్, మరియు సీనియర్ డాక్టర్లు ఈరోజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని కలిసి వారి సంఘీభావాన్ని తెలియజేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడే అధికారులకు సహకరించాలని కోరారు.

# ఘనంగా మేడే వేడుకలు















**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** 139వ మే దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో వివిధ డివిజన్‌లలో ఎర్రజెండాలు ఆవిష్కరించారు. భాస్కర్ రావు భవన్‌లో సిపిఐ నగర కార్య దర్శి కె.కనకరాజ్, మెయిన్ చౌరస్తాలో రాష్ట్ర సమితి సభ్యులు గోషిక మోహన్, పవర్ హౌస్ కాలనీలో మాటేటి శంకర్, జనగామలో టి.రమేష్ కుమార్, ఎల్ బినగర్‌లో మార్కా పురి సూర్య, ఫైవింక్లైన్ చౌరస్తాలో గండి ప్రసాద్, ఎఐటియుసి నగరసమితి ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన మే డే కార్యక్రమంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సౌందర్య ఎర్రజెండా ఆవిష్కరించారు. అనంతరం ఆసుపత్రి ఆర్‌ఎంఒ డాక్టర్ అప్పారావు, వైద్య సిబ్బంది అన్వర్, సునంద, జోసెఫ్ మరియు సీనియర్ నాయకులు చి.్రా మైసయ్యలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా పూర్వ కార్యదర్శి గౌతం గోవర్ధన్, నగర కార్యదర్శి కె.కనక రాజ్‌లు మాట్లాడుతూ చికాగో అమరవీరులు చిందిం చిన రక్తం నుండి పుట్టిందే ఎర్రజెండా అని కార్మిక హక్కుల సాధనకోసం నిరంతరం పోరాడేది ఎర్రజెండా మాత్రమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, ప్రజా సంఘాల నాయకులు తాళ్ళ పెల్లి మల్లయ్య, శనిగరపు చంద్రశేఖర్, మడికొండ ఓదెమ్మ, అసాల రమ, రేణుకుంట్ల ప్రీతం, పడాల కన కరాజు, అబ్దుల్ కరీం, సిరిసిల్ల మల్లేష్, వై.లెనిన్, జగన్ దుబాసి రేణుక, తిరుమల, చిలుముల రాజయ్య, మాతంగి సాగర్, నాని తదితరులు పాల్గొన్నారు.

*** న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో..**

**అంతర్గాం :** అంతర్జాతీయ కార్మిక దినోత్స వాన్ని పురస్కరించుకొని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వ ర్యంలో అంతర్గాం మండలంలోని పలు గ్రామాలు, రామగుండం పట్టణంలోని పలు కాలనీల్లో మేడే వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పలుచోట్ల నాయ కులు జెండాలను ఎగురవేశారు. ఈ సంద ర్భంగా అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు మెరుగు చంద్రయ్య మాట్లా డుతూ చికాగో అమరుల స్ఫూర్తితో కార్మిక, కర్షక హక్కుల రక్షణకై పోరాడుదామని పిలు పునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పైడిపల్లి అమృతమ్మ, జంపయ్య, పవన్, ఇస్లావత్ కిషన్ భూక్య కిషన్, అనిల్, తాళ్ల పూడి కృష్ణ, గణేష్, ఈశ్వర్, సలీం, గౌసోద్దీన్, వెంకటేష్‌లు పాల్గొన్నారు.

**అంతర్గాంలో మే డే వేడుకలు**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని ఎమ్పీడీవో కార్యాలయం ఎదుట సిఐటియు అనుబంధ గ్రామ పంచాయతీ కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో మే డే వేడుకలను గురువారం నిర్వహించారు. యూనియన్ మండల అధ్యక్షుడు తూడూరి శ్రీనివాస్‌గౌడ్. మండల ప్రధాన కార్యదర్శి సురేష్‌లు జెండా ఎగురవేశారు. కార్మిక వర్గం పోరాడి సాధిం చుకున్న కార్మిక చట్టాల్ని మే డే స్ఫూర్తితో రక్షించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఆడారి నర్సింగరావు, దంతుల పోచం, చిత్తారి మల్లేష్, కండి శంకర్‌లు పాల్గొన్నారు.

**పెద్దపల్లి టౌన్ :** ప్రపంచ కార్మిక దినోత్స వాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ప్లంబింగ్ యూనియన్ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించుకోవడం జరి గింది. ఈ కార్యక్రమానికి ప్లంబింగ్ యూని యన్ అధ్యక్షులు చంద్రగిరి ఉదయ్ హాజరై జండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చికాగో కార్మిక పోరాట అమరవీరుల స్ఫూర్తితో భారత కార్మికవర్గం తమ హక్కులు, సౌకర్యాల కోసం కనీస జీవన ప్రమాణాలను మెరుగుప రచాలని కార్మిక వర్గం బలమైన పోరాటాలు నిర్వహించాలని, దేశంలో కార్మికవర్గం మెరు గైన సౌకర్యాల కోసం పనిదినాల, గంటల తగ్గింపు కోసం కార్మికవర్గం పోరాటాలు చేస్తుంటే మరోపక్క మోదీ ప్రభుత్వం కార్పొ రేట్, పెట్టుబడుదారులకు ఊడిగం చేస్తూ, కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ, కార్మిక హక్కులను హరించి వేస్తున్నారని దుయ్యబ ట్టారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు ఆరెపల్లి మానస్ కుమార్, బండారి సదానందం, మాచర్ల శంకర్, లక్ష్మణ్, బోయిని రమేష్, మనోజ్, వంశీ, జబీ, సలీం, అమాన్, శంకర్, సాగర్, రమేష్, రాజు పాల్గొన్నారు.

**ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాల్లో గురువారం వివిధ కార్మిక సంఘాల ఆధ్వ ర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. అమాలి కార్మికులు, తాపీ మేస్త్రి సంఘం నాయకులు, పారిశుధ్య కార్మికులు, ఆటో కార్మికుల ఆధ్వర్యంలో ఎఐటియుసి జెండాను ఆవిష్కరించి మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా ఉన్నప్పుడే పోరాటాలతో తమ సమస్యలను పరిష్కరించుకోగలుగుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**రంగంపల్లిలో ఘనంగా ..**

**పెద్దపల్లి రూరల్ :** ప్రపంచ కార్మికుల దినో త్సవం సందర్భంగా పెద్దపల్లి మండలం, రంగంపల్లి 10వార్డులో సిపిఐ మండల కార్య దర్శి పెర్క సతీష్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ప్రజలు నాయకులు పెర్క శ్రీకాంత్, మొహమ్మద్ అన్వర్, అంబాల మోహన్, పెర్క శ్రవణ్ అంబాల సాయికు మార్, పెర్క ప్రవీణ్, వేముల శ్రీనివాస్, మొదలు ప్రజలు పాల్గొన్నారు.

**గోదావరిఖని :** కార్మికుల హక్కులను కాలరా స్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచాలని, సింగరేణి ప్రైవేటీకరణకు వ్యతిరే కంగా కార్మికవర్గమంతా పోరాడాలని రామ గుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. గురువారం మేడే కార్మిక దినోత్సవం సందర్భంగా రామగుండం పారి శ్రామిక ప్రాంతంలోని కార్మికవర్గానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. గోదావరి ఖనిలోని 2వ ఇంక్లయిన్ గని వద్ద ఎర్ర జెండా ఎగురవేశారు. సింగరేణిలో కెసిఆర్ అమలు చేసిన జీవోలను అమలు పర్చకుండా కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నార న్నారు. కార్మిక వ్యతిరేక విధానాలకు నిరస నగా ఈనెల 20వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. మేడే స్ఫూర్తితో బిఆర్‌ఎస్ పార్టీ ప్రభుత్వం కార్మిక హక్కుల కోసం అడుగడుగునా నిలి చిందన్నారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు వడ్డెపల్లి శంకర్, నారాయణదాసు మారుతి, రామరాజు, కోడి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జిపిలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎల్‌పిఒ

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలో సీతంపేట, ఖమ్మంపల్లి గ్రామపంచా యతీలను గురువారం డిఎల్‌పిఒ కె.సతీష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీతం పేట, ఖమ్మంపల్లి గ్రామపంచాయతీలలో ఆకస్మిక తనిఖీలో భాగంగా గ్రామపంచాయితీ రికార్డులను, పారిశుద్ధ్య పనులను పరిశీలించి,గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా ఎటువంటి నిర్మాణ పనులు చేయరాదని హెచ్చరించడం జరిగింది.

అలాగే శ్రేగ్రిగేషన్ షెడ్డులో కంపోస్టు ఎరువు తయారు చేయాలని పంచాయతీ కార్యదర్శి, సిబ్బం దికి తగు సూచనలు చేశారు. వైకుంఠధామం, నర్స రీని సందర్శించి వాటరింగ్ సక్రమంగా చేయుట, నీటి ఎద్దడి లేకుండా చూడాలని ఆదేశించారు. గ్రామపంచాయతీలలో ఇంటిటింకీ తిరిగి గ్రామపం చాయతీ పారిశుధ్య పనుల నిర్వహణ, చెత్త సేకరణ పై ప్రజలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఎల్ఆ ర్ఎస్ పథకంలో నమోదు చేసుకున్న దరఖాస్తు దారులను ఫోన్ ద్వారా సంప్రదించి ఫీజ్ చెల్లించి రెగ్యులర్ చేయించవలసిందిగా ఆదేశించారు. వారి వెంట సంబంధిత పంచాయతీ కార్యదర్శి సిబ్బంది పాల్గొన్నారు.

## మదర్ థెరిస్సాలో ఇంటర్వ్యూ స్కిల్స్

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో టాస్క్ వారి ఆధ్వ ర్యంలో ఇంటర్వ్యూ స్కిల్స్ అను అంశంపై ప్రోగ్రాంను నిర్వహించారు. రిసోర్స్ పర్సన్ శ్రీని వాస్ మాట్లాడుతూ నేటి ఆధునిక ప్రపంచంలో ఇంటర్వ్యూ స్కిల్స్ ఉద్యోగ సాధనలో ఎంతో కీలక పాత్ర పోషించుతుందని పేర్కొన్నారు. కళా శాల చైర్మన్ ఎడవెల్లి నవీన్ మాట్లాడుతూ తమ కళాశాలలో మారుతున్న కాలానికి అనుగుణంగా అత్యధునిక ప్రయోగశాలలు మరియు మౌలిక సౌకర్యాలు కల్పించబడుతున్నాయని పేర్కొన్నారు. కళాశాల డైరెక్టర్ ఏ. నవత మాట్లాడుతూ టాస్క్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కళా శాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.శ్రీనివాస్ మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థుల యొక్క నైపుణ్యం పెంపొందించడంలో భాగంగా ఇటువంటి ప్రోగ్రాంలు నిర్వహించి అధిక సంఖ్యలో ఉద్యోగ నియామకాలలో ముందున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా కళాశాల అకౌంట్స్ ఆఫీసర్ పి.పవన్ కుమార్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీ సర్ కె.వెంకటేశ్వర్లు, అధ్యాపకులు, మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అకాల వర్షం..అపార నష్టం



**ప్రజాపక్షం/ముత్తారం :** అకాల వర్షం అన్నదాతకు అపారన ష్టాన్ని మిగిల్చింది. పంట దిగు బడి చేతికొచ్చే సమయంలో కురిసిన అకాల వర్షం రైతన్న ఆశలపై నీళ్లు చల్లింది. ఇప్పటికే ఒకమారు రాళ్ల వర్షానికి పంట నష్టపోయిన రైతులు పేరుపోక ముందే మరో మారు బుధవారం రాత్రి పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలంలోని పలు గ్రామాల్లో రాత్రి ఉరుముల, మెరుపులతో గాలి దుమారంతో కూడిన వర్షం కురిసింది. దీంతో వరి పంట పొలాల్లోని వడ్ల గింజలు రాలిపోయాయి. రైతు లకు అపారనష్టం వాటిల్లింది. అలాగే అరటి, మామిడి, పంటలు బాగా దెబ్బ తిన్నాయి. అరటి రైతులకు కొలుకోలేని దెబ్బతగిలింది. అలాగే పలు గ్రామా ల్లోని ప్రధాన రహదారులపై భారీ వృక్షాలు నేలమట్టం అయ్యాయి.

## పాఠశాల ప్రారంభం నాటికి యూనిఫామ్ అందజేయాలి

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 1418 మంది విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల ప్రారంభం నాటికి విద్యార్థిని, విద్యార్థులకు యూనిఫామ్ (కుట్టిన దుస్తులను) అందించాలని ఎంపిడిఒ సురేష్ ఆదేశించారు.గురువారం ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ వినాయక మహిళా శక్తి టైలరింగ్ సెంటర్ ను ఎంపీడీవో పరిశీలించారు.

# అదనపు ఎస్‌పి, స్పెషల్ బ్రాంచ్ డిఎస్‌పిలకు ప్రశంసా పత్రాలు



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** జిల్లాలో గ్రూప్–1, గ్రూప్–3 2024 పరీక్షలు అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించిన నోడల్ అధికారి అదనపు ఎస్పీ చంద్రయ్య, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ మురళీ కృష్ణలకు అప్పటి టిజిపిఎస్‌సి చైర్మన్ మహేందర్ రెడ్డి అందించిన ప్రశంసా పత్రాలను గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ మహేష్ బి గితే చేతుల మీదుగా వారికి అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో సమర్థవంతంగా విధులను నిర్వహించి ఇలాంటి ప్రశంస పొందాలని ఆకాంక్షించారు.

# పదిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు కలెక్టర్ అభినందన

✻ జిల్లా విద్యార్థికి రాష్ట్ర స్థాయిలో మూడో ర్యాంక్



**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** పదో తరగతి ఫలితాల్లో జిల్లా విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపగా, వారిని కలెక్టర్ అభినందించారు. పదో తరగతి ఫలితాలు బుధవారం వెలువడగా, జిల్లాకు చెందిన వివిధ విద్యాలయాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపగా, వారిని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అభినందించి, సన్మానించారు. జిల్లా నుండి పి. వర్షిణి 591/600మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో మూడో స్థానంలో నిలవగా, కలెక్టర్ అభినందించి సన్మానించారు.ఈకార్యక్రమంలో ఆయా విద్యాలయాల బాధ్యులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ అంటే! భారత రాజ్యాంగ హక్కులను కాలరాయడమే



**ప్రజా పక్షం / ఇల్లంతకుంట:** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని పొత్తూరులో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం 139వ మేడే ఉత్సవాలు ఘనంగా జరిగాయి. హమాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు, సిపిఐ మండల కార్యదర్శి భూంపెల్లి భూంరెడ్డి జెండా ఆవిష్కరణ చేయగా, సిపిఐ జిల్లా నాయకులు మంద సుదర్శన్ మాట్లాడుతూ శ్రమ జీవుల రక్తంతో ఎరుపెక్కిన జెండాకు నేటితో 139 సంవత్సరాలు పూర్తయిందని అన్నారు. అనేక సంవత్సరాలుగా కార్మికులు శ్రమ జీవులు సంఘటితంగా పోరాడి తమ అక్కులు సాదించుకున్నారని అన్నారు. భారత రాజ్యాంగం పై ప్రమాణం చేసి పాలన కొనసస్తున్న వారు ఆపరేషన్ కగార్ పేరిట, మావోయిస్టుల, ఆదివాసీ బిడ్డలపై దారుణ మారణకాండ ను కొనసాగిస్తున్నారని దుయ్యబట్టారు. చిత్తశుద్ధి ఉన్న తక్షణమే కగార్ యుద్ధాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ అంటే ఎర్ర జెండా పై జరుగుతున్న యుద్ధం గా మనం భావించాలని అన్నారు. తక్షణమే మావో యిస్టులతో శాంతి చర్చలు జరుపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాండ్ర ఎల్లయ్య, శ్రీనివాస్, తిరుపతి,రాజయ్య మల్లేశం, మరియు హమాలీలు, గ్రామ ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ఏఐటియూసి పోరాట ఫలితంగానే అంగన్వాడీలకు వేసవి సెలవులు



✻ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు ఎదురుగట్ల మమత

**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** అంగన్వాడీలకు మే నెల నుండి సెలవులు ప్రకటించినందుకు గాను హర్షం వ్యక్తం చేస్తూ సియం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్కకు ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి చిత్రపటాలకు రాజన్న సిరిసిల్ల ఏఐటియూసి జిల్లా అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు ఎదురుగట్ల మమత మాట్లాడారు. ఏఐటియూసి పోరాట ఫలితంగానే అంగన్వాడీలకు ఎండాకాలంలో సెలవులు ప్రకటించారని అన్నారు. రేపటి నుండి అంగన్వాడీలు టిహెచ్ఆర్ ఇచ్చి మే నెల మొత్తం సెలువులు తీసుకోవచ్చని అన్నారు. నిన్న ఐసిడిఎస్ కమిషనర్‌తో హైదరాబాద్‌లో జరిగిన చర్చల్లో వారు సెలవులు ప్రకటించడం జరిగిందన్నారు. పోరాటాల ద్వారానే హక్కులు సాధించవచ్చని మరోసారి నిరూపన అయ్యిందని అన్నారు. వేసవి సెలవులు ప్రకటించిన ప్రభుత్వానికి మంత్రి సీతక్కకు, అధికారులకు ఏఐటియూసి పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండికొప్పుల పద్మ, ట్రెజరీ ఓరగంటి శ్యామల, టీచర్లు సైదా షఫీ, శాంత, సరోజన, పద్మ, రాధ, రేణుక, సునీత, లక్ష్మి , సరళ, చిట్టి, వనజ, ఆయాలు లక్ష్మి , నీలిమ, పాల్గొన్నారు.

# అభ్యంతరాలు ఉంటే చట్టపరంగా ఎదుర్కోవాలి

**ప్రజాపక్షం/ ముస్తాబాద్ :** తాము చట్ట బద్దంగా దృవీకరణ పత్రాలు పొంది రాజీవ్‌యువ వికాసం ఇంటర్వ్యూలకు హాజరైతే కొంత మంది నాయకులు అడ్డుకోవడం సరైంది కాదని, ఏమైనా అభ్యంతరాలు ఉంటే చట్టపరంగా ఎదుర్కొవాలే తప్ప ఇలా అడ్డుకోవడం ఏంటని అన్నారు. గురువారం ముస్తాబాద్ మండల బేడ బుడగ జంగం నాయకులు దొక్క రాజేష్, కడమంచి రవి ప్రశ్నించారు. ఇటీవల ముస్తాబాద్ మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా ఇంటర్వ్యూలు నిర్వహించారని తెలిపారు. ఈ ఇంటర్వ్యూలకు బేడ బుడగ జంగం సామాజిక వర్గానికి చెందిన కొంత మంది ఇంటర్వ్యూలకు హాజరు కాగా కొంత మంది వ్యక్తులు అడ్డుకున్నారని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న బేడ బుడగ జంగం సామాజిక వర్గం వారిని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు పూర్తి స్థాయి విచారణ జరిపి, ఇతర జిల్లాలలో మండలాలలో ఉన్న వారు వీరి రక్తసంబంధికులేనని పూర్తి అధారాలతో ఉన్నత అధికారులకు నివేదించారని గుర్తు చేశారు. జిల్లా ఉన్నతాధికారులు, రెవెన్యూ సిబ్బందిఅందించిన నివేదిక పరిశీలన అనంతరం బేడ బుడగ జంగం కుల దృవీకరణ పత్రాలు జారీ అయ్యాయని తెలిపారు. సామాజికంగా, ఆర్థికంగా రాజకీయంగా విద్యాపరంగా బేడ బుడగ జంగాలు ఎంతో వెనుకబడి ఉన్నాయని, ప్రస్తుత ప్రభుత్వం రాజీవ్‌యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకుని అధికారులు జారీ చేసిన సర్టిఫికేట్‌లతో ఇంటర్వ్యూలకు హాజరు కాగా, తమను అడ్డుకోవడం సబబు కాదని అన్నారు. మరోసారి ఇలాంటివి పునారావృతం అయితే సహించబోయేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగం నాయకులు మోతె పెద్ద వెంకటి, పర్వతం శ్రీనివాస్, సదుల శేఖర్, మోతె రాజు, పూర్ణ చందర్, రమేష్, స్వామి, చింటూ తదితరులు ఉన్నారు.

# బిసి కులగణన అభినందనీయం



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** మండల కేంద్రంలో బీజేపి శ్రేణులు ప్రధాన మంత్రి నరేంద్ర మోడి చిత్రపటానికి పాలభిషేకం చేశారు. గురు వారం మండల కార్యదర్శి సందుపట్ల లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షులు దాసరిగణేష్ అద్వర్యంలో పాలభిషేకం చేయగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులగణనను ఆమోదింప చేసినప్పటికిని అందరు హర్షం వ్యక్తం చేశారు.గత డెబ్బై సంవత్సరాలనుండి ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం మద్దతునివ్వలేదని కేవలం ప్రధాని నరేంద్రమోడికే సాధ్యమైందని కొనియాడారు. బీసీలంతా ఇప్పుడు ఒక్కటి కావాలని అందరు ఐక్యంగా ఉండాలని తెలిపారు. బుగ్గారెడ్డి, దుంపెన శ్రవంతి రాజిరెడ్డి, మిర్యాల్‌కార్ రవి, రంజిత్, దీటి నర్సయ్య, రామ్‌రెడ్డి, బాలకృష్ణ, కిష్టయ్య, అబ్దుల్లా, చేకూటిరాజు, రవీందర్‌నాయక్,సంజీవ్‌రెడ్డి తదీతరులున్నారు.

# ఘనంగా మేడే వేడుకలు..



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** మండలంలోని అన్ని గ్రామాలలో మేడే వేడుకలు ఘనంగా జరిపారు. గురువారం పారిశుధ్య కార్మికులు కార్మికుల జెండాగద్దె వద్ద కార్మికులు జెండాను ఎగుర వేశారు. పతాకవిష్కరణ చేసి కార్మికుల ఐక్యతను చాటారు.ఎందరో మహనీయులు తమరక్తాన్ని చింది ంచిన రోజుగా మేడే పర్వదినంగా భావిస్తారు.కార్మిక వర్గానికే కాకుండా ప్రపంచ కార్మికులందరికి శ్రమను గుర్తించిన రోజని అన్నారు.వెట్టిచాకిరికి విముక్తి చెందినదిగా మేడేని జరుపుకుంటామని ఎల్లారెడ్డిపేట కార్మిక సంఘాలు తెలిపారు. వెంకటాపూర్, గొల్లపల్లి, రాజన్నపేట, గ్రా మాలలో మజ్జిగ ప్యాకెట్లు ముక్కశంకర్ అందించారు. వెంకటా పురంలో సీనియర్ నాయకులు కోల నర్సయ్య, మామిండ్ల తిరుప తిబాబు జెండారు ఆవిష్కరించగా వివిధ గ్రామాలలో బాపురెడ్డి. పాతరూరి భూపాల్, ఎర్పుల నారయణ, నమిలికొండ బాబు, హమాలీ సంఘాలు, కూలీలు అంతటా ఎరుపుజెండాను ఎగురవేసి రెపరెపలాడించారు.

# సమ్మర్ క్యాంప్ సద్వినియోగం చేసుకోండి



\- మండల విద్యాధికారి కృష్ణహరి

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** మండలంలోని అక్కపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల వద్ద వేసవికాలం సెలవులు ఉన్నందున సమ్మర్‌క్యాంప్ సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి కృష్ణహరి ప్రారంభం చేశారు. నలభై రోజుల పాటు జరిగే ఈ శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. ప్రస్తుత పోటీ పరీక్షలలో ఆంగ్లం భాష,ప్రావిణ్యతపై పట్టు సాధించాలని కోరారు.స్పోకెన్ ఇంగ్లీష్ పేద విద్యార్థుల కోసం ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత విద్య అభ్యసించి మంచి స్థాయి సాధించాలని పిల్లల తల్లితండ్రులకు విద్యార్థులకు, ఎల్లారెడ్డి పేట మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

# మండల్ లీగల్ అథారిటీ సర్వీస్ ఘనంగా మేడే వేడుకలు

**ప్రజాపక్షం/మెట్‌పల్లి:** కార్మిక చట్టాల గూర్చి తెలుసుకుంటే ప్రయోజనం లేదని, వాటిని ఉపయోగించుకకుంటేనే లాభాలు ఉంటాయి అని మెట్ పల్లి సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు. గురువారం మేడే అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా మండల లీగల్ సర్వీసెస్ అధ్యర్యంలో నిర్వహిచిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన ముఖ్య అతిధి గా పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ . ఇన్సూరెన్స్ గూర్చి, ప్రావిడెంట్ ఫండ్ గూర్చి మన దేశంలో అనేక చట్టాలు కార్మికుల, ప్రజల కోసం సిద్దంగా ఉన్నప్పటికి వాటిని సద్వినియోగం చేసికోవడానికి మనం చట్టప్రకారం నిబంధనలు సైతం పాటించాలని, ఒక వేళ నిబంధనలు పాటించకుండా చట్టాల నుండి ప్రయోజనాల్ని పోందలేం అని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, జాయింట్ కార్యదర్శి గజెల్లి రాందాస్, కార్యవర్గం సభ్యులు , కార్మిక కార్యాలయ జూనియార్ అసిస్టెంట్ గణేష్, ఏఐటియూసీ జిల్లా కార్యదర్మి ఎండి. ఉస్మాన్,



ఏఎస్ఐ సత్యనారాయణ, తదితరులు పాల్గోన్నారు.

# కార్మిక సంఘం ఆధ్వర్యంలో

మేడే వేడుకలను ఏఐటియూసీ కార్మిక నాయకులు అధ్వర్యంలో గురు వారం మెట్ పల్లి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ హమాలీ కార్మిక సంఘం, వెల్లుల్ల రోడ్ భవన నిర్మాణా కార్మిక సంఘం, మున్సిపల్ కార్మిక సంఘూలతో కలిసి ఏఐటీయూసీ జిల్లా , కా ర్యదర్మి ఎండి. ఉస్మాన్, ఘనంగా జెండా ఆవిష్కరించి కార్మికులందరికి 139వ మేడే శుభాకాంక్షలు



తెలిపారు. అనంతరం వారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఎందరో కార్మికుల త్యాగ ఫలితంతో కార్మికుల దినోత్సవం జరుపుకుంటున్నాం, 44 కార్మిక చట్టం అమలులో ఉంటే వాటిని బిజెపి కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి కేవలం నాలుగు కార్మిక చట్టాలను అమలు చేయడంపై అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం అధ్యక్షులుపోట్ల ప్రసాద్ , మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షులు బర్ల లక్ష్మ ణ్, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు ఏశమేనని గణేష్ , ప్రధాన కార్యదర్ములు,ఉపాధ్యక్షులు,సంఘం సభ్యులు పాల్గోన్నారు.

# కార్మికులకు సన్మానం..



**ప్రజాపక్షం/వేములవాడటౌన్:** అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా జనతా గ్యారేజ్ ఆధ్వర్యంలో గురు వారం కార్మికులకు జనతా గ్యారేజ్ యజమాని అజ్జు భాయ్ సన్మాన కార్యక్ర మాన్ని నిర్వహించి కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు మెంగని రవి, తోట లచ్చయ్య, పొంచెట్టి శ్రీనివాస్, శనిగారపు ప్రకాష్, లింగంపల్లి మల్లయ్య, పత్తిపాక నర్సయ్య, చిత్రం రాజమల్లు, గసికంటి జితేందర్, చింతం శంకర్, మహమ్మద్ మన్వర్, తదితరులు పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై కేసు నమోదు

**ప్రజాపక్షం/సిర్పూర్ టి :** సిర్పూర్ టి పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం వాహనాలను తనిఖీ చేస్తుండగా నెంబర్ ప్లేట్లు లేకుండా అతివేగంగా, నిర్లక్ష్యంగా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న మానపల్లి రాజు, చంకాపూర్ భగీరథలను పోలీసులు పట్టుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ కమలాకర్ మాట్లాడుతూ వాహనదారులు లైసెన్సు, ఇన్సూరెన్స్, పొల్యూషన్, ఆర్‌సి కార్డు, ఫిట్‌నెస్, టాక్సీ పేపర్ (వర్తిస్తే), ఖాకీ యూనిఫామ్ (వర్తిస్తే) వంటి పూర్తి పత్రాలు తమ వద్ద ఉంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించవద్దని, అలా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## సివిల్ సర్వీసెస్ పరీక్షకు మైనారిటీలకు ఉచిత శిక్షణ

### జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి

**ప్రజాపక్షం/ నస్పూర్ :** యుపిఎస్‌సి సివిల్ సర్వీసెస్ 2026 పరీక్ష కోసం తెలంగాణ రాష్ట్ర మైనారిటీ స్టడీ సర్కిల్, మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 100 మంది మైనారిటీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి తెలిపారు. ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, బౌద్ధ, జైన, పార్సీ మైనారిటీ వర్గాల అభ్యర్థులు ఈ శిక్షణకు అర్హులని ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మహిళా అభ్యర్థులకు 33.33శాతం, వికలాంగులకు 5శాతం సీట్లు రిజర్వేషన్ల ప్రకారం కేటాయిస్తామని తెలిపారు. మొదటిసారి స్టడీ సర్కిల్‌లో ప్రవేశం పొందే అభ్యర్థులు ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలని, ఎంపిక పూర్తిగా మెరిట్ ఆధారంగా ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి ప్రొఫెషనల్ లేదా సాధారణ డిగ్రీ పూర్తి చేసిన మైనారిటీ అభ్యర్థులు ఈ నెల 24వ తేదీలోగా https://cet.cgg.gov.in లేదా www.tmreistelangana.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె సూచించారు. జూన్ 5వ తేదీన జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహిస్తామని ఆమె వెల్లడించారు. ఆసక్తి, అర్హత కలిగిన మైనారిటీ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రభుత్వ పాఠశాల ఫలితాలపై సర్వత్రా విమర్శలు

### సగానికి పైగా విద్యార్థులు ఫెయిల్

**ప్రజాపక్షం/సిర్పూర్ టి :** సిర్పూర్ టి మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో వెల్లడైన పదో తరగతి ఫలితాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. 164 మంది వి ద్యార్థులు చదివిన ఈ పాఠశాలలో కేవలం 79 మంది మా త్రమే ఉత్తీర్ణత సాధించగా, 85 మంది విద్యార్థులు ఫెయిల్ కావడం విద్యాశాఖ అధికారులను, తల్లిదండ్రులను దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ఫలితాలపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇంత పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఫెయిల్ కావడానికి గల కారణాలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు విద్యా నిపుణులు విద్యార్థుల నిర్లక్ష్యాన్ని కారణంగా చూపుతుండగా, పలువురు తల్లిదండ్రులు, విద్యావేత్తలు ఉపాధ్యాయుల పనితీరును ప్రశ్నిస్తున్నారు. పాఠశాలలో సరైన బోధన జరగకపోవడం, ఉపాధ్యాయులు తగిన శ్రద్ధ చూపకపోవడం, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు లేకపోవడం వంటి కారణాల వల్లనే ఇలాంటి ఫలితాలు వచ్చాయని వారు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ, సిలబస్ ఎక్కువ ఉండటం, విద్యార్థులకు త గినంత సమయం లేకపోవడం వల్ల కొంత మంది వెనుకబడి ఉండవచ్చని తెలిపారు. ఒక ప్రభుత్వ పాఠశాలలో సగానికి పైగా విద్యార్థులు ఫెయిల్ కావడం విద్యా రంగంలో చర్చనీయాంశంగా మారింది. దీనికి కేవలం విద్యార్థులను లేదా ఉపాధ్యాయులను మాత్రమే నిందించడం కాకుండా, విద్యా వ్యవస్థలోని లోపాలను గుర్తించి సరిదిద్దాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. పండగలు, ప్రభుత్వ ఖర్చులు మారినా విద్యా వ్యవస్థ, ఉపాధ్యాయుల తీరు మారకపోవడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. భవిష్యత్తులో ఇలాంటి దుస్థితి పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని వారు పేర్కొంటున్నారు.

## దేశవ్యాప్త కుల గణన చరిత్రాత్మక నిర్ణయం



**ప్రజాపక్షం / దండేపల్లి :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా జన గణనతో పాటు కుల గణన చేపట్టాలని తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని బిజెపి సీనియర్ నాయకులు రఘునాథ్ వెరబెల్లి హర్షించారు. ఈ సందర్భంగా దండేపల్లి మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో నరేంద్ర మోదీ చిత్రపటానికి రఘునాథ్ వెరబెల్లి, బిజెపి నాయకులు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని మోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకమైనదని, దేశ వ్యాప్తంగా కుల గణన చేపట్టడం ఇదే మొదటిసారి అని తెలిపారు. గతంలో కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు కుల గణనపై ఆలోచన చేసినప్పటికీ ముందుకు సాగలేదని అన్నారు. దేశంలోని బిసి, ఎస్‌సి, ఎస్‌టిలకు న్యాయం జరగాలని, అన్ని రంగాల్లో వారికి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో, వారు కూడా ఆర్థికంగా, రాజకీయంగా బలపడడానికి ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. దేశ ప్రజలందరూ ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నారని తెలిపారు. ప్రజల కోసం పని చేసే ప్రభుత్వం నరేంద్ర మోదీ ప్రభుత్వం అని మరోసారి నిరూపితమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గోపతి రాజయ్య, మోటపలుకుల గురువయ్య, ఎంబడి సురేందర్, కింద నరేష్, పత్తిపాక సంతోష్, డంకా లక్ష్మ ణ్, బత్తుల శేఖర్, పిట్టల అశోక్, గడికొప్పుల సురేందర్, కర్ణాల కిషన్, గుండా రవీందర్, వనపర్తి రాకేష్, చీర్ల వెంకటేశ్వర్లు, గొల్ల మల్లేష్, గురువయ్య, నలిమెల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## తాండూరులో టాపర్లకు ఘన సన్మానం



**ప్రజాపక్షం/ తాండూర్ :** తాండూరు మండలంలోని ఐదు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నుండి పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు గురువారం ఎంపిడిఒ కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. తహసిల్దార్ ఇమ్రాన్ ఖాన్, ఎంపిడిఒ శ్రీనివాస్, సిఐ కుమారస్వామి పాల్గొని విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు చేరుకోవడానికి చదువు ఎంతో ముఖ్యమని వారు సూచించారు. అచలాపూర్ విద్యార్థిని పుప్పాల పూజిత (567 మార్కులు) మొదటి స్థానం సాధించగా సిఐ కుమారస్వామి రూ. 10,000 ప్రోత్సాహక బహుమతి అందించారు. రేచిని విద్యార్థి పెద్దింటి మల్లికార్జున్ (547 మార్కులు) రెండవ స్థానం పొందగా తహసిల్దార్ ఇమ్రాన్ ఖాన్ రూ. 6,000 బహుమతి అందజేశారు. అచలాపూర్ విద్యార్థి సముద్రాల జస్వంత్ (541 మార్కులు) మూడవ స్థానంలో నిలవగా ఎంపిడిఒ శ్రీనివాస్ రూ. 4,000 నగదు పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ ప్రసాద్, ఎంపిఒ అనిల్ కుమార్, ఎంఇఒ మల్లేశం, ఎఒ సుష్మ, హెచ్ఎంలు ఉమాదేవి, ప్రదీప్, కాంగ్రెస్ నాయకులు సూరం రవీందర్ రెడ్డి, ఎండి ఈసా, ఉపాధ్యాయులు రవికుమార్, సాంబమూర్తి, శ్రీరాములు, పంచాయతీ కార్యదర్శులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అక్షరాస్యతలో ఆసిఫాబాద్‌ను అగ్రస్థానంలో నిలపాలి

### అదనపు కలెక్టర్ దీపక్ తివారి



**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** అక్షరాస్యతలో జిల్లాను ముందు వరుసలో ఉంచాలని, నూరు శాతం అక్షరాస్యత సాధనకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డేవిడ్‌తో కలిసి విద్యా, వైద్య, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖల అధికారులు, సెర్ప్, మెప్మా అధికారులతో నవభారత సాక్షరత కార్యక్రమంపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దీపక్ తివారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకం ఉల్లాస్ ద్వారా నవభారత సాక్షరతా కార్యక్రమంలో భాగంగా బడికి వెళ్లని 15 సంవత్సరాలు పైబడిన నిరక్షరాస్యులకు జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా ప్రాథమిక అక్షరాస్యతతో పాటు వృత్తి నైపుణ్యాలను నిరంతరం అందించడమే లక్ష్యమని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల విద్యార్థులను తప్పనిసరిగా ప్రాథమిక పాఠశాలలో, ఉన్నత పాఠశాల విద్యార్థులను ఇంటర్మీడియట్ కళాశాలలో చేర్పించేలా విద్యాశాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు. బడి వయస్సు గల పిల్లలెవరూ బడి బయట ఉండకూడదని, జిల్లాను అక్షరాస్యతలో అగ్రస్థానంలో నిలిపేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ విద్యాధికారి యాదయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి బానోత్ దత్తారావు, జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారాం, జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, మెప్మా ప్రాజెక్టు అధికారి మోతిరామ్, విద్యాశాఖ అధికారులు ఉదయ్ బాబు, మధుకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 139వ మే డే వేడుకలు




### శ్రీరాంపూర్‌లో

**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** నస్పూర్ ఏరియాలోని ఐఎన్‌టియుసి బ్రా ంచ్ కార్యాలయంలో 139వ మే డే దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గురువారం ఏరియా వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్రావు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ గరిగ స్వామి, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కలవేన శ్యామ్, సెంటర్ సెక్రెటరీ లేగల శ్రీనివాస్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పేరం రమేష్, జీవన్ జోయల్, భీమ్ రవి, మెండే వెంకట్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

### ఆసిఫాబాద్‌లో

**ప్రజా పక్షం / ఆసిఫాబాద్ :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా 139వ మేడే వేడుకలను కార్మికులు ఘనంగా నిర్వహించారు. గురువారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జానకపూర్‌లో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ నెల 20న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జగజంపుల తిరుపతి, కానజీ వీరన్న, రాపల్లి రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆకలి తీరేలా దివాకరన్న పెరుగన్నం

**ప్రజాపక్షం/ మంచిర్యాల ప్రతినిధి :** పేదలకు భోజనం అందించడం మా ట్రస్ట్ ప్రధాన ఉద్దేశ్యమని, ఆకలి తీర్చడం ద్వారా కొంతైనా సాయం చేస్తున్నందుకు సంతోషంగా ఉందని మంచిర్యాల మాజీ ఎంఎల్‌ఎ దివాకర్ రావు, నడిపెల్లి విజిత్ కుమార్ పేర్కొన్నారు. మే 1న మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తాలో నడిపెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దివాకరన్న పెరుగన్నం కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు, నడిపల్లి ట్రస్ట్ చైర్మన్ విజిత్ రావు మాట్లాడుతూ పేదలు, నిరుపేదల కోసం ఉచితంగా చల్లటి పెరుగన్నం అందించేందుకు ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, ఎండ వేడిమి మధ్య ఉపశమనం కలిగించేలా ప్రతిరోజూ వందలాది మందికి ఈ అన్నప్రసాదాన్ని అందించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నడిపెల్లి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కాగజ్‌నగర్ సిఐగా కె. ప్రేమ్ కుమార్ బాధ్యతల స్వీకరణ

**ప్రజాపక్షం/కాగజ్ నగర్ :** కాగజ్‌నగర్ పట్టణ నూతన సిఐగా కె. ప్రేమ్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. రామగుండం కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల సిఎస్‌బి 2 నుండి బదిలీపై ఆయన కాగజ్‌నగర్‌కు వచ్చారు. ఈ సందర్భంగా సిఐ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ కాగజ్‌నగర్ పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణకు స్థానిక పోలీసులు 24 గంటలు ప్రజాసేవకు సిద్ధంగా ఉంటారని తెలిపారు. అంతేకాకుండా, ప్రజాసేవ, శాంతి భద్రతలు, ప్రజా ఆస్తుల పరిరక్షణ కోసం సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. స్థానిక సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, అన్ని వేళలా ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్ఐ సుధాకర్ పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

### మండల విద్యాశాఖ అధికారి సుభాష్

**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** విద్యార్థులు చిన్ననాటి నుండే ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకోవాలని మండల విద్యాధికారి సుభాష్ అన్నారు. గురువారం తన కార్యాలయంలో మండలంలోని వివిధ పాఠశాలల పదో తరగతి టాపర్లను ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ పదో తరగతి ఫలితాల్లో విద్యార్థులు మంచి ప్రతిభ కనబరచడం సంతోషంగా ఉందని తెలిపారు. రాబోయే రోజుల్లో మరింత మెరుగైన ఫలితాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# హక్కుల సాధనకు పోరాటం ఒక్కటే మార్గం

**ప్రజాపక్షం/ఎడపలి:** కార్మికుల, కర్షకుల హక్కుల సాధనకు పోరాట మొక్కటే మార్గమని ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్ముల గంగాధర్ అన్నారు. గురువారం నిజామాబాద్‌జిల్లా ఎడపల్లి మండలం లోని ఆయా గ్రామాల్లో మేడే నిర్వహించారు. ఎడపల్లి మండల కేంద్రంలోని రైతు కూలి సంఘం కార్యాలయం ఎదుట గుమ్ముల గంగాధర్, జంలంలో శ్రీపతి మల్లేష్, పోచారంలో కాష రవి, అంబంలో సుదర్శన్, ఎడపల్లి జిపి వద్ద గంగాధర్ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం వారి కార్మిక పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన కార్మికులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్ముల గంగాధర్ మాట్లాడారు. అమెరికాలోని షికాగోలో 1886లో మే 1న ప్రారంభించిన కార్మిక పోరాటంలో చాలా మంది కార్మికులు పోలీసుల కాల్పుల్లో మరణించారని అన్నారు. ఈ పోరాటం జరిగి 139సంవత్సరాలు గడుస్తుందని, ఈ ఘటనలో మృతి చెందిన కార్మికుల గుర్తుగా మే డే ను నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నో పోరాటాలు చేస సాధించుకన్న తెలంగాణలో ప్రభుత్వం కార్మికుల శ్రేయస్సుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వాలు దేశాన్ని,



రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేసిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్మిక నాయకులు నారాయణ,సుదర్శన్, గంగామణి, కాశిగొల లింగవ్వ, ఎల్లయ్య, రాధ, చిన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల శ్రమశక్తి వెలకట్టలేనిది



**ప్రజాపక్షం/నేరడిగొండ:** మేడే సందర్భంగా నేరడిగొండ మండలంలోని బోథ్ ఎమ్మెల్యే కార్మికులను శాలువలతో ఘనంగా సన్మానించి మేడే సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ 25వ సెంచరీలో యంత్ర శక్తి శాస్త్ర సాంకేతికత పెరిగిన దృష్ట్యా కార్మికులు లేనిది ఏ యంత్రం పనిచేయదు అని ప్రపంచ మనుగడకు మూలం శ్రమశక్తి అని కార్మికుల శక్తి వెల కట్టలేనిదని రాత్రి పగలు అని తేడా లేకండా కష్టపడి పనిచేస్తారని వారిని గౌరవించుకోవడానికి ఒక రోజు అంటూ ఉన్నందున మనం గర్వపడాలని అన్నారు.అనంతరం కార్మికులకు పది వేల పారితోశికం అందజేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్మిక యూనియన్ల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల రక్షణకు పోరాటం చేద్దాం

**ప్రజాపక్షం/బైంసా:** బైంసా లో మేడే సందర్భంగా ర్యాలీ నిర్వహించి ఐబి వద్ద ఎర్రజెండాను ఎగురవేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిర్మల్ జిల్లా వ్యాప్తంగా బీడీ, హాస్పిటల్, అంగన్వాడి, కేజీబీవీ, ఆశ, హాస్టల్ ఇతర అనేక రకాల లక్షలాది మంది కార్మికులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ,ప్రధానంగా బీడీ కార్మికులు జీవన భృతి ఇవ్వాలని, బీడి పరిశ్రమను నాశనం చేసే కొట్పా చట్టాన్ని రద్దు చేయాలని,కనీస వేతనాల జీవోని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పోరాటాలు నిర్వహిస్తున్నారు.కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్, స్కీం వర్కర్లందరూ తమ పని రెగ్యులరైజ్ కోసం, 26వేల కనీస వేతనం అమలు కోసం, ఉద్యోగ భద్రత కోసం పోరాడుతుంటే, ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని, కార్పొరేట్లకు అనుకూలంగా కార్మిక చట్టాలను మారుస్తూ కార్మికుల శ్రమ శక్తిని దోపిడీ చేస్తున్నాయని విమర్శించారు. కార్మికుల హక్కుల రక్షణకై అమెరికాలో అమరులైన చికాగో వీరుల సాక్షిగా పోరాటాన్ని ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జే.రాజు మాట్లాడుతూ కార్మిక కర్షక ఐక్యతతో ఉద్యమాలు నిర్వహించి కార్పొరేట్ అనుకూల మోడీ ప్రభుత్వ మెడలు వంచాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు గంగామణి,భోజన్న,లత విజయలక్ష్మి, ఏఐకేఎంఎస్ నాయకులు,గంగాధర్, పోతన తదితరులు పాల్గొన్నారు.

## మెరిసిన మట్టిలో మాణిక్యం



**ప్రజాపక్షం/ఎడపల్లి:** వారు లక్షలాది రూపాయల ఫీజులు కట్టలేదు. అంతా కూలినాలి చేసుకొని కుటుంబాలను పోషించుకునే వారే. ఆ విద్యార్థి తల్లిదండ్రులు నిరక్షరాస్యులే. వారికి చదువులు లేవు. కానీ పిల్లలపై గంపెడాశలైతే ఉన్నాయి. ప్రాథమిక విద్య నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో విద్యను అభ్యసించి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చదివించారు. తమ కుటుంబాలు ఆర్థికంగా వెనుకబడి ఉండొచ్చుకానీ తమ చదువుకు ఆర్థిక పరిస్థితులు ఏమాత్రం ఆటంకం కావని నిరూపించాడు ఆ విద్యార్థి. బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో ఎడపల్లి మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల, గురుకుల విద్యార్థులు సత్తా చాటారు. సొంత మండలంను కాదని ఎక్కడో నిజామాబాద్, హైదరాబాద్ లాంటి నగరాల్లో లక్షలాది రూపాయలు ఫీజులు చెల్లించి కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఏమాత్రం తీసిపోని విధంగా జ్యోతిభా పూలే బాలుర గురుకుల పాఠశాలలో చదివిన పోచారం గ్రామానికి చెందిన ఒడ్డెటి అఖిల్ అనే విద్యార్థి అసాధారణ మార్కులు సాధించాడు. 600మార్కులకు గాను 569మార్కులు సాధించి మండలంలోనే మొదటి స్థానంలో నిలిచి వారితో పోటీపడి మార్కులు సాధించి పలువురితో ప్రశంసలు అందుకుంటున్నారు. ఈ సందర్భంగా అఖిల్ తల్లిదండ్రులు మాట్లాడుతూ.. తమ కుమారులను జాన్కంపేట్ గ్రామంలోని ఇమేజ్ స్కూల్లో 4వ తరగతి వరకు చదివించి ఆర్థిక పరిస్థితులు బాగా లేకపోవడంతో గురుకుల పాఠశాలల్లో చేర్పించామని అన్నారు. ఈ క్రమంలో 10వ తరగతి ఫలితాల్లో మండల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచి తమ కుమారుడు పేరు నిలబెట్టాడని ఆనందం వ్యక్తం చేశారు. పాలిటెక్నిక్ చేసి ఇంజనీరింగ్ పూర్తి చేయాలన్నదే తన లక్ష్యమని అఖిల్ పేర్కొన్నారు.

## జర్నలిస్టుల సేవలు అభినందనీయం




**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్:** జర్నలిస్టులు చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయమని నిజామాబాద్ ట్రాఫిక్ ఏసిపి నారాయణ అన్నారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రతియేటా వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం ఆదర్శనీయమన్నారు. జిల్లాలో ఎండలు మండుతున్నాయని వివిధ పనుల కోసం నగరానికి వచ్చే ప్రజలు మంచినీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని గుర్తుచేశారు. వేసవి దప్పిక తీర్చేందుకు జర్నలిస్టుల తరహాలో స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మైనర్ డ్రైవింగ్‌పై నిరంతరం స్పెషల్ డ్రైవ్ ఉంటాయని, పేరెంట్స్ తమ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రామకృష్ణ, శేకర్, మండే మోహన్, నవీన్, ప్రవీణ్, ఉమామహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## నెల రోజుల పాటు ఉచిత అన్నదాన కార్యక్రమం



**ప్రజాపక్షం/ఎడపలి:** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయ ట్రస్టు ఆధ్వర్యంలో బుధవారం నుంచి నెల రోజుల పాటు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్ట్ ఛైర్మన్ వెంకటేశ్వర శర్మ తెలిపారు. ఈ మేరకు గురువారం బోధన్ జడ్జి వేశ తల్పసాయి, ఏసీపీ శ్రీనివాస్ లు సాయిబాబా అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఎండకాలం దృష్టిలో పెట్టుకొని భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వెంకటేశ్వర శర్మ వెల్లడించారు. వేసవి కాలంలో పేద వారికి, వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం మే నెలలో నెల రోజుల పాటు నిర్వహిస్తామన్నారు. ఆకలితో అలమటించే పేదవారికి, వృద్ధులకు అన్నదానం చేయడమనేది తనకు దక్కిన అదృష్టమని పేర్కొన్నారు. గురువారం నుంచి ప్రారంభమైన అన్నదాన కార్యక్రమాన్ని ఈ నెల 31వ తేది వరకు నిరంతరాయంగా పేదవారికి, భక్తులకు అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం పేదలను దృష్టిలో పెట్టుకొని ఎండకాలంలో నెల రోజుల పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని బోధన్ జడ్జి శేష తల్పసాయి, ఏసీపీ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

## సాఫ్ట్ బాల్‌లో జిల్లాకు మంచి పేరు తేవాలి

**ప్రజాపక్షం/నేరడిగొండ:** తెలంగాణ రాష్ట్ర 11వ జూనియర్ జిల్లాల సాఫ్ట్బాల్ చాంపియన్ షిప్ పోటీలకు వెళ్తున్న క్రీడాకారుల శిక్షణ శిబిరాన్ని బుధవారం ప్రధానోపాధ్యాయురాలు పద్మ సందర్శించి పోటీలలో పాల్గొనే క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ స్వామి వివేకానంద స్టేడియం జగిత్యాల లో జరిగే పోటీలలో గెలుపొంది జిల్లాకు పన్నె తీసుకురావాలని అన్నారు.ఈ శిబిరంలో సాఫ్ట్బాల్ ఉపాధ్యక్షుడు గోడెం జ్యోతిరామ్,కార్యదర్శి ఎస్కె అఖిల్,ప్రధాన కార్యదర్శి పిడి గంగాధర్,జాయింట్ సెక్రెటరీ నాగరాజు,రాజేశం,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఐలమ్మ గద్దె వద్ద ఎర్ర జెండా ఎగరేసిన: జనసేన పార్టీ

**ప్రజాపక్షం/బైంసా:** బైంసా పట్టణంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సుంకెట మహేష్ బాబు మాట్లాడుతూ కార్మికులు 8 గంటలు పని చెయ్యాలి కాని యాజమాన్యం చట్టానికి వ్యతిరేకంగా ఎక్కువగంటలు పనిచేయించుకుంటున్నారు.కార్మికుడు లేకుంటే అస్సలు ఉత్పత్తి జరగదు,అలాంటి శ్రామికుడికి ఎక్కడ గుర్తింపు లేదు.మహిళ కార్మికులకు పని ప్రదేశంలో ఎలాంటి సౌకర్యాలు,భద్రత లేదు.పని చేస్తున్న దగ్గర ఉద్యోగ భద్రత,కనీస వేతనం,పనికి తగ్గ ప్రతిఫలం దక్కడం లేదు.కార్మికుడికి పిఎఫ్ సౌకర్యం కల్పించడం లేదు ఆరోగ్య భద్రత లేదు.వలస కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేసి వారికి న్యాయం చేయాలని జనసేన పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో రమేష్, నవీన్, ముఖేష్, మహమ్మద రఫీ, వినోద్, లక్ష్మణ్, ముత్యం జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగంలో కాటలైజర్ తో వశిష్ట హై స్కూల్ భాగస్వామ్యం

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** కాటలైజర్ తో ఈ బాగ్యస్వామ్యం తో నిర్మల్ విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తు నూతన అవకాశాలు లభించనున్నాయి.ప్రముఖ విద్యా సంస్థ ద్వారా నిర్వహించబడుతున్న కాటలైజర్ ప్రోగ్రామ్‌తో వశిష్ట స్కూల్ ఇప్పుడు భాగస్వామ్యం సాధించింది.ఈ ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థులకిఉత్తమ విద్య,సమగ్ర అభివృద్ధి అందించడమే లక్ష్యం ముఖ్యంగా ఐఐటి,ప్రీ ఫౌండేషన్ తరగతులు 6నుండి10 వరకు విద్యార్థులకు శాస్త్రం,గణితంలో బలమైన పునాది ఏర్పడేలా చేస్తుంది. తద్వారా భవిష్యతులో ఐఐటిజేఈఈ వంటి పోటీ పరీక్షల్లో విజయం సాధించేందుకు వీలు కలుగుతుంది.చిన్నప్పటి నుంచే విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది.గణితాన్ని సరదాగా నేర్చుకునేలా మాథ్స్ హ్యాండ్స్ ఆన్ లెర్నింగ్ టూల్స్ ప్రవేశపెట్టారు.
ఆటలు, ప్రాక్టికల్ యాక్టివిటీల ద్వారా గణితం పట్ల భయం పోయి, ఆసక్తి పెరుగుతుంది. ఏఐ ప్రోమ్టు ఇంజనీరింగ్ ద్వారా విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పరిచయం చేస్తారు. కంప్యూటర్లతో ఎలా కమ్యూనికేట్ చేయాలో నేర్పుతారు.ఇది భవిష్యత్‌కు విద్యార్థులను సిద్ధం చేస్తుంది. రోబోటిక్స్ ద్వారా విద్యార్థులు రోబోట్లను ఎలా తయారు చేయాలి,ప్రోగ్రామ్ చేయాలి అనే విషయాలు నేర్చుకుంటారు.టెక్నాలజీ పట్ల ఆసక్తి పెరుగుతుంది.ఈ అన్ని అవకాశాలతో నిర్మల్ లాంటి దూర ప్రాంతంలో ఉన్నా వశిష్ట స్కూల్ విద్యార్థులు హైదరాబాద్ వంటి మహానగరాల్లోని విద్యార్థులతో సమానంగా పోటీ చేయగలుగుతారు.అదే స్థాయి విద్యయద,వనరులు,అవకాశాలు ఇప్పుడు అందుబాటులో ఉన్నాయి.విద్యార్థుల భవిష్యత్తు కోసం వశిష్ట స్కూల్ తీసుకుంటున్న ఈ ముందడుగు అభినందనీయం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల చైర్మన్ గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ప్రిన్సిపాల్ మాధవి కోరారు.

## ఇంటిగ్రేటెడ్ పాఠశాల కోసం స్థలం పరిశీలన..

**ప్రజాపక్షం/కుంటాల:** ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం కోసం అవసరమైన స్థలాన్ని గురువారం బైంసా ఆర్డీఓ కోమల్ రెడ్డి పరిశీలించారు.దౌనెల్లి శివారులో సుమారు 20 ఎకరాల భూమిని గుర్తించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరుగుతుందని ఆర్డీఓ తెలిపారు.అనంతరం కుంటాల సొసైటీ లో జొన్నల కొనుగోలు కేంద్రాని పరిశీలించారు.కొనుగోళ్ల వేగవంతం చేయాలని సిబ్బందికి ఆదేశించారు.తహసీల్దార్ కమల్ సింగ్,డి.టి.నరేష్ గౌడ్,సొసైటీ చైర్మన్ సల్ల గజ్జరాం,అధికారులు ఉన్నారు.

# అమరవీరుల పోరాట స్ఫూర్తితో కార్మికుల హక్కులకు పోరాడాలి

**ప్రజాపక్షం/బోధన్:** చికాగో అమరు వీరుల పోరాట స్ఫూర్తితో కార్మిక హక్కులకై పోరాడాలని ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షుడు పుట్ట వరదయ్య అన్నారు. ప్రపంచ కార్మిక వర్గ పోరాట దినం మే డే సందర్భంగా నిజామాబాద్ జిల్లా బోధన్ ఐఎఫ్‌టియు కార్యాలయం వద్ద ఎర్ర జెండాను ఆవిష్కరించారు. అనంతరం వరదయ్య మాట్లాడుతూ.. 139సంవత్సరాల క్రితం అమెరికా దేశంలోనే చికాగో నగరంలో 8గంటల పని దినం కోసం వేలాది మంది కార్మికులు పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించారని అన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను అక్కడి ప్రభుత్వం పరిష్కరించకుండా కార్మికులపై కాల్పులు జరిపి వారి ప్రాణాలను తీసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంత అణచివేసిన ఉవ్వెత్తున కార్మిక పోరాటాలు ఇంకా ఉధృతం అయ్యాయని గుర్తు చేశారు. కార్మిక పోరాటాలకు తలొగ్గిన ప్రభుత్వం 8గంటల పని దినంతో పాటు, ఇతర సంక్షేమ పథకాలను అమలు చేశారని తెలిపారు. కార్మికుల రక్తపుమడుగులో నుంచి పుట్టిందే ఎర్రజెండా అని, కార్మిక వర్గ పోరాట చిహ్నంగా ఎర్ర జెండాను మే డే రోజున కార్మిక వర్గం ప్రపంచ వ్యాప్తంగా ఎగురవేస్తున్నారని పేర్కొన్నారు. నిత్యావసర సరుకుల ధరలు పెంచి ప్రజలపై పన్నుల భారం పెంచారని అన్నారు. శ్రామిక వర్గంపై నిర్బంధ దాడి పెరిగిందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలను ఉధృతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి.సాయిలు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ పి.గంగాధర్ గౌడ్, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు పేట సాయిలు, గీత కార్మిక సంఘం అధ్యక్షుడు శంకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి అలాల్ సాయాగౌడ్, లక్ష్మణ్ గౌడ్, చెక్కి క్యాంపు సాయాగౌడ్, పివైఎల్ జిల్లా నాయకులు మేకల వినోద్, గీత కార్మిక సంఘం నాయకులు శ్రీనివాస్ గౌడ్, రాజేందర్ గౌడ్, బండారి గంగాధర్, వెంకట్ గౌడ్ తదితరులున్నారు.

## ఉచిత గాలికుంటు టీకాలు

**ప్రజాపక్షం/మాక్లూర్:** మాక్లూర్ మండలం మెట్టుపల్లి, వల్లభాపూర్ గ్రామంలో పశువైద్య శాఖ ఆధ్వర్యంలో ఆవులకు, గేదెలకు ఉచితంగా గాలికుంటు వ్యాధి టీకాలు పంపిణీ కార్యక్రమాన్ని పశువైద్యులు డాక్టర్ కిరణ్ దేశ్‌పాండే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి పశు వైద్యులు కిరణ్ దేశ్‌పాండే మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పశువులకు గాలికుంటు వ్యాధి సమూలంగా నిర్మూలించడానికి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వ్యాధి సోకిన పశువులకు మొదట తీవ్ర జ్వరం కలిగి మూతిపై పుండ్లతో మేతమెయ్యకుండా నడవలేక ఇబ్బంది పడి పునరుత్పత్తి సామర్థ్యం తగ్గిపోతుందని చనిపోతాయని కావున ప్రతి ఒక్క పాడి రైతు టీకాలు వేయించాలని సూచించారు. అదేవిధంగా పాడి రైతులందరికి పశు పోషణపై సూచనలు చేశారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో చల్లటి ప్రదేశాల్లో ఉంచి ఎక్కువ మొత్తంలో నీటిని అందించాలని వారు సూచించారు. పశువుల పెంపకంపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మాక్లూర్ పశు వైద్యులు దేశ్‌పాండే, విఎల్‌వో సునీత, కళ్యాణి, శ్యామల, పుష్ప, గంగాధర్, మహేశ్వర్, సికిందర్, పాష, గోపాల మిత్రలు, పాడి రైతులు పాల్గొన్నారు.

## ఆలయాన్ని నిర్మించుకోవడం అభినందనీయం



**ప్రజాపక్షం/బోధన్:** అంతాపూర్ తండా గ్రామ వాసులు బంజారాల ఆరాధ్య దైవమైన జగదాంబ మాత సేవాలాల్ మహారాజ్‌ల మందిరాన్ని నిర్మించుకోవడం అభినందనీయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం నిజామాబాద్ జిల్లా వర్ని మండలంలోని అంతాపూర్ తండాలో జగదాంబ మాత సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శ్రీ బాబుసింగ్ మహారాజ్‌తో కలిసి ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంతాపూర్ తండా పెద్దలు, డాక్టర్ మోతిలాల్, డాక్టర్ హరికృష్ణ, పోచారం తనయుడు సురేందర్ రెడ్డి, నామాల సాయిబాబా తద ఇతరులు పాల్గొన్నారు. అనంతర వర్ని మండల కేంద్రంలోని సిసిడి పంక్షన్ హాల్‌లో వర్ని ఉమ్మడి మండలాలకు చెందిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు.

## కేంద్ర ప్రభుత్వం తీరు అభినందనీయం



**ప్రజాపక్షం/నిజామాబాద్‌ప్రతినిధి:** జనగణనలో భాగంగా కులగణన కూడా చేస్తామని కేంద్ర ప్రభుత్వం తీరు అభినందనీయమని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి, తాహెర్‌బిన్ హందార్ పాల్గొని మాట్లాడారు. జనగణనలో భాగంగా కులగణన కూడా చేస్తామని చెప్పి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన తీరు అభినందనీయమని దేశంలో కులగణనకు కేంద్ర ప్రభుత్వం ఒప్పుకోవటమనేది ప్రజల పక్షాన 5 సంవత్సరాలు నిరంతరం కేంద్రంపై ఒత్తిడి తెచ్చిన నాయకులు రాహుల్‌గాంధీకే ఈ ఘనత దక్కుతుందన్నారు. దేశంలో ఎవరి వాట ఎంత తీసుకోవాలని ఆలోచించే వ్యక్తి రాహుల్గాంధీ అని సంపన్నుల కంటే పేదవారి కోసం ఎక్కువ ఆలోచన ఉన్న వ్యక్తి రాహుల్‌గాంధీ దేశ స్వాతంత్ర్యం ప్రాణాలర్పించిన కుటుంబం నుండి వచ్చిన వ్యక్తిగా దేశంలో కులగణన జరిగితేనే ఓబీసీలకు న్యాయం జరుగుతుందని నమ్మిన వ్యక్తి రాహుల్ గాంధీ అన్నారు. రాహుల్‌గాంధీ ఆలోచన మేరకు సిఎం రేవంత్‌రెడ్డి సహచర మంత్రివర్గం రాష్ట్రంలో విజయవంతంగా కులగణన పూర్తి చేశామన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి, రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జావిద్ అక్రమ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్‌గౌడ్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు నరేందర్‌గౌడ్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు వైశాక్షి, సంతోష్, ఎస్టీసెల్ అధ్యక్షులు యాదగిరి, సాయికిరణ శివ పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా కులగణనపై మోదీ చారిత్రాత్మక నిర్ణయం

**ప్రజాపక్షం/సారంగాపూర్:** దేశవ్యాప్తంగా కులగణన చేపడతానన్న ప్రధాని నరేంద్ర మోదీ నిర్ణయం చారిత్రాత్మకమని సారంగాపూర్ మండల బిజెపి అధ్యక్షుడు కాల్వ నరేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో బిజెపి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి కాంగ్రెస్ సర్కార్లు కులగణనను చేపట్టలేదని విమర్శించారు. ప్రస్తుతం కుల, జనగణనతో బీసీలకు, అణగారిన వర్గాలకు న్యాయం జరుగుతుందని నరేష్ అన్నారు. ప్రధాని మోదీ తీసుకున్న నిర్ణయాలు పేద ప్రజలకు మేలు చేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు చంద్రప్రకాష్ గౌడ్, సాహెబ్‌రావు, విలాస్, చెన్న రాజేశ్వర్, వీరయ్య, సాగర్ రెడ్డి,నారాయణ, భూమారెడ్డి, సాధురామ్ రెడ్డి, తిరుమల చారి, రంజిత్, శేఖర్, నవీన్ యాదవ్, లింగ రెడ్డి, రమణయ్య, లక్ష్మణ్, భీమాలింగం, మహేష్ రెడ్డి నర్సయ్య, నారాయణ, నారాయణ రెడ్డి, భూమేష్, మహేష్, శివరం, సురేష్, గోకుల్, సంతోష్ పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలి



**ప్రజాపక్షం/మోర్తాడ్:** మేడే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక విధానాలను త్రిప్పి కొట్టాలని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజా పంథా జిల్లా నాయకులు జి.కిషన్ పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలకేంద్రంలో గురువారం ఉదయం జెండాను ఎగుర వేసి మేడే కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా నాయకులు జి.కిషన్ మాట్లాడుతూ.. కార్మిక హక్కుల కోసం, కార్మికుల పని గంటల తగ్గుదల కోసం, కార్మికుల వేతనాల పెంపు కోసం, సరైన పనికి సరైన వేతనం కొరకు సాగిన పోరాటంలో చిందిన ఎర్రనీ రక్తమే ఈ ఎర్రజెండా ఎన్నో వందల సంవత్సరాలు పోరాడి కోట్లాడీ తెచ్చుకున్న ఈ హక్కులను మనం కాపాడుకోవాలన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాల రాస్తుందని విమర్శించారు. కార్మిక చట్టాలను ఆధాని, అంబానీ, బడాబడా వ్యాపారవేత్తల వద్ద నరేంద్ర మోడీ ప్రభుత్వం తాకట్టు పెట్టిందని విమర్శించారు. పోరాడితే పోయేదేమి లేదని, బానిస సంకేళ్ల తప్ప అనే నినాదాన్ని మనం గోంతెత్తి చాటాలని, మన హక్కుల సాధన కోసం మళ్లీ మనం ఉద్యమించాలని, కార్మిక హక్కులను విస్మరిస్తున్న మోడీ ప్రభు మీ వైఖరి మార్చుకోకపోతే దేశ వ్యాప్తంగా ఉద్యమాలను నిర్మిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కిషన్, దశరత్, డాక్టర్ శ్రీను, గజానంద్, నాగలక్ష్మి, గంగు, రాజు, భాసన్న, సురేందర్, రవి, ముత్తెన్న, నర్సయ్య, గంగారాం, రాజేశ్వర్, పోశన్న తదితరులు పాల్గొన్నారు.

## శ్రమకు తగ్గ వేతనం చెల్లించాలి

**ప్రజాపక్షం/కోటగిరి:** కార్మికుల శ్రమకు తగ్గ వేతనం చెల్లించాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం నిజామాబాద్ జిల్లా కోటగిరి, పొతంగల్ మండలలోని పలు గ్రామాల్లో మే డే దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు కార్మిక జెండాలను ఆవిష్కరించి, కార్మిక పోరాటంలో అమరులైన వీరులకు ఘన నివాళులు అర్పించారు. ఎందరో కార్మిక వీరుల ప్రాణ త్యాగాల ద్వారా 12గంటల పని దినాలను 8గంటలకు సాధించుకున్నామని చెప్పారు. కాని ప్రస్తుతం అది ఎక్కడ అమలు కావడం లేదని వారు విమర్శించారు. ప్రభుత్వాలు కార్మికుల శ్రమదోపిడికి అడ్డుకట్టా వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## డిసిసి అధ్యక్షుడిని కలిసిన అడెల్లి ఆలయ పాలకవర్గం



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** సారంగాపూర్ మండలంలోని సుప్రసిద్ధ అడెల్లి గ్రామంలో గల శ్రీ మహా పోచమ్మ ఆలయ పాలకవర్గం గురువారం డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు ని జిల్లా కేంద్రంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.చైర్మన్ భోజగౌడ్,ధర్మకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు.ప్రతి ఆదివారం భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో వస్తారని వారికి ఇబ్బందులు కలగకుండా చూడాలని నూతన పాలకవర్గానికి సూచించారు.ఇందలో మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సయ్య తదితరులున్నారు.

## ప్రతి కార్మికునికి చట్టాలపై అవగాహన పెంచాలన్నది డిఎల్‌ఎస్‌ఏ లక్ష్యం

**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :** ప్రతి కార్మికునికి చట్టాలపై అవగాహన ఉన్నప్పుడే తన హక్కులను కాపాడుకోగలుగుతాడని అప్పుడే మేడే దినోత్సవానికి సార్థకత ఉంటుందని నిజామాబాద్ ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవా సాధికార సంస్థ ఛైర్మన్ జి.వి.ఎన్. భరత లక్ష్మి అన్నారు. గురువారం మేడే సందర్భంగా కార్మికులకు కార్మిక చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మేడే ప్రాముఖ్యతను, కార్మికుల చట్టాలపై అవగాహన ఉన్నట్లయితే జరిగే ప్రయోజనాలను, కార్మికులకు ప్రభుత్వం కల్పిస్తున్న చట్టాలు, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఆయా చట్టాలు వారికి ఏవిధంగా ఉపయోగపడతాయని అన్న విషయాలపై అవగాహన ఉండాలన్నారు. కార్యక్రమంలో డిఎల్‌ఎస్‌ఏ ఛైర్మన్ ఉదయ భాస్కర్ రావు, లేబర్ ఆఫీసర్ యోహాన్, డిఎల్‌సి సభ్యులు రాజ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాయిరెడ్డి, మాణిక్‌రాజు, సూపరింటెండెంట్ శైలజ, కోర్టు సిబ్బంది, భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## టియుసిఐ ఆధ్వర్యంలో మేడే వేడుకలు

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** ప్రపంచ కార్మిక దినం 139వ మేడేను సోఫినగర్ బీడీ ఫ్యాక్టరీ,తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్(టియుసిఐ) ఆధ్వర్యంలో బీడీ కార్మికులు ఘనంగా మేడే నిర్వహించారు.ప్యాకింగ్ జిల్లా కార్యదర్శి పోశెట్టి మేడే జెండాను ఆవిష్కరించి కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు తెలుపుతూ కార్మికులు ఐక్యంగా పోరాడాలని 44 చట్టాలను నాలుగు కోట్లుగా తీసుకొచ్చిన చట్టాలను రద్దు చేయాలని ఈ నెల 20వ తేదీన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను సంపూర్ణంగా విజయవంతం చేస్తామని కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాజేందర్ ఎల్లయ్య,లక్ష్మణ్,వెంకటి,గంగామణి తదితరులు పాల్గొన్నారు.

## సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి

**ప్రజాపక్షం/నేరడిగొండ:** నేరడిగొండ మండల పరిధిలోని విద్యార్థిని విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగము చేసుకోవాలనే ఉద్దేశంతో చెడు అలవాట్లకు దూరంగా ఉండేటట్టు,భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడానికి జిల్లా ఎస్పీ ఆదేవాల మేరకు అర్హులైన రెండవ తరగతి నుండి పదవ తరగతి చదివే విద్యార్థులందరూ సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు.

## పోలీసు ఆధికారులకు ఎస్పీ అభినందలు



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో గురువారం రోజున ఏప్రిల్ నెలకు సంబంధించిన క్రైమ్ మీటింగ్ లో జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల జరిగిన దొంగతనం కేసులో దొంగలను అతి తక్కువ సమయంలో పట్టుకొని అట్టి కేసులో బాధితుల యొక్క కోల్పోయిన ప్రాపర్టీని రికవరీ చేసినందుకు జగిత్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ఎస్.వేణుగోపాల్, ఎస్సై ఈ. కిరణ్ కుమార్,కానిస్టేబుల్ విశాల్, జీవన్ లను అభినందించి ప్రశంసా పత్రాలు జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అందజేశారు.

## ఊరేగింపుగా సౌడాలమ్మ బోనాల జాతర



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామంలో యాదవ్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సౌడలమ్మ విగ్రహ శోభయాత్ర ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని భక్తి శ్రద్ధలతో సౌడలమ్మ కు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు భక్తులు శోభాయాత్ర పాల్గొన్నారు. యాదవ సంఘం నుంచి ప్రతి ఇంటి నుండి బోనం వండి డమరుక,డప్పు చప్పులతో ఊరేగింపుగా వెళ్ళి దేవాలయంలోని సౌడలమ్మ భక్తులు నైవేద్యాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం కుల పెద్దలు ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పదిలో ఫలితాల్లో సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదో తరగతి పరీక్షల ఫలితాల్లో జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని మల్లన్న పేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ,పదవ తరగతి చదువుతున్న 28 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 28 మంది విద్యార్థులు పాసై 100శాతం ఉత్తీర్ణతను సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జమున దేవి తెలిపారు .8 మంది విద్యార్థులు 500 కు పైగా మార్కులు సాధించారు .మండలంలోని ప్రభుత్వ & స్థానిక సంస్థల పాఠశాలల లో మల్లన్న పేట విద్యార్థిని లక్కాకుల వైష్ణవి 544 మార్కులతో రెండవ స్థానం సాధించారు . వైష్ణవిని గొల్లపల్లి మండల విద్యాధికారి ,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జమున దేవి ప్రశంసించి సన్మానించారు .ఈ సందర్భంగా మండల విద్యాధికారి జమున దేవి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలలే అద్భుతంగా పనిచేస్తున్నాయని ,ప్రభుత్వ ఉపాధ్యాయులు అత్యుత్తమ బోధన చేస్తున్నారని తెలియజేశారు .కావున ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులు చేరే విధంగా తల్లిదండ్రులను విద్యార్థులను ప్రోత్సాహించాలని ఈ సందర్భంగా కోరారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు యాళ్ల అమర్ నాథ్ రెడ్డి ,పల్లె హరికృష్ణ ,నందయ్య పాల్గొన్నారు.

## ఘనంగా మేడే ఉత్సవాలు



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే పురస్కరించుకొని జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా నుండి పంచాయతీ కార్మికులు ర్యాలీ నిర్వహించి మండల పరిషత్ కార్యాలయం వద్ద సిఐటియు మండల అధ్యక్షుడు జంగిలి ఎల్లయ్య పథకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1886లో అమెరికా దేశంలోని చికాగో నగరంలో వేలాదిమంది కార్మికులు 8 గంటల పని దినాలు ఉద్యోగ భద్రతకై పెట్టుబడి దారి వర్గం మీద తిరుగుబాటు చేసి ఆరుగురు కార్మికులు అమరత్వం పొంది ఏడుగురు ఉరిశిక్షకు గురి అయ్యి ఫాసిస్టు పోలీస్ ప్రభుత్వం జరిపిన కాల్పుల్లో వేలాదిమంది గాయాలపాలై చరిత్రకెక్కిన సందర్భంగా అంతర్జాతీయ శ్రామిక వర్గ దినోత్సవం గా మే డే ను ప్రకటించింది .నాటి అమరత్వం పోరాటాల సందర్భంగా భారత కార్మిక వర్గం 8 గంటల పని దినాలను ఉద్యోగ భద్రతను హక్కులను చట్టాలను కార్మిక వర్గం పొందిన దని అన్నారు .ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు జంగిలి ఎల్లయ్య ,ఉపాధ్యక్షులు తడగొండ సురేష్ ,చెవుల మద్ది రాజయ్య ,సాతల మహేష్ ,సామల వీరస్వామి , సి పెల్లి సాయి,ఆశా కార్యకర్తలు ,హమాలీ కార్మికులు,వివిధ గ్రామాల పంచాయితీ కార్మికులు,ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఎస్.సి లో మెరిసిన విద్యకుసుమం గుంటుకుల సహస్ర

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన గుంటుకుల సురేందర్ అశ్విని దంపతుల కుమార్తె గుంటుకుల సహస్ర జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఆల్ఫోర్స్ ఈ టెక్నో స్కూల్ లో పదవ తరగతిలో 585 మార్కులతో తన ప్రతిభను చాటింది. 2024–25 విద్యా సంవత్సరంలో ఆల్ఫోర్స్ ఈ టెక్నో స్కూల్ టాపర్ గా నిలిచింది. గుంటుకుల సహస్ర, తన తల్లిదండ్రులను ఆల్ఫోర్స్ విద్యా సంస్థలు అధినేత నరేందర్ రెడ్డి అభినందిం చారు. గుంటుకుల సహస్ర, మాట్లాడుతూ తన తల్లిదండ్రుల, స్కూల్ ఉపాధ్యాయుల ప్రోత్సాహంతోనే 585 మంచి మార్కులు సాధించానని, చదువులో ముందుండి తల్లిదండ్రుల పేరుతొ పాటు ఉపాధ్యా యుల పేరుని నిలబెడతా అని గుంటుకుల సహస్ర సందర్భంగా పేర్కొంది.




## ఉప్పుమడుగు సహకార సంఘం కార్యదర్శి సస్పెండ్

ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం చేశాడని వేటు

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** ధాన్యం కొ నుగోళ్ల అంశంలో నిర్ల క్షంగా వ్యవహరిస్తున్న జగిత్యాల జిల్లా రా యికల్ మండలం ఉప్పు మడుగు ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘం కార్యదర్శి తిరుపతిని సస్పెండ్ చేస్తూ జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు సంఘం పాలక వర్గానికి ఆయన ఆదేశా లు జారీచేశారు. ఉప్పుమడుగు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు కల్పించకపో వడంతో పాటు ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి హమాలీలను ఏర్పాటు చేయకపో వడంతో వీరాపూర్ రైతు లు ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో సంఘం కార్యదర్శి తిరుపతి పై అధికారులు వేటు వేశారు. ఈ నేపథ్యం లో వీరాపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్,రాయికల్ తహసీల్దార్ ఖయ్యూం, డి టీ గణేష్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ సాయి కుమార్ లు గురువారం సందర్శించి వెంటనే ధాన్యం కొనుగోళ్లు చేపడతామని తెలిపారు.

## వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

బుగ్గారం ఎంఇఒ వెంకటేశ్వర్లు




**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన వేసవి శిక్షణ శిబిరాలను 6 నుం డి 9వ తరగతి విద్యార్థులు సద్వినియోగం చేసుకో వా లని జగిత్యాల జిల్లా బు గ్గారం మండల విద్యాధి కారి వెంకటేశ్వర్లు కోరారు. బుగ్గారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో గురువారం వేసవి శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభిం చారు. అనంతరం విద్యార్థులకు నోటు బుక్కులు, పెన్నులు అంద జేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరం 15 రోజులపాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో వివిధ అంశాలపై ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ పురుషోత్తం, ఎంఐఎస్ రాజేష్ పాల్గొన్నారు.

## బీసీ కులగణన దేశానికి ఆదర్శం

జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా కుల గణన చేపట్టి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రక్రియలో భాగంగా అసెంబ్లీ లో కుల గణన పై ఆమోదం తెలిపి దేశానికి దిక్సూచిగా మారీ కేంద్రంపై ఒత్తిడి తెచ్చి, కేంద్ర ప్రభుత్వం క్యాబినెట్ కమిటీ దేశ వ్యాప్తంగా కుల గణన చేపట్టడానికి ఆమోదం తెలపడం పై జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్, ఎంపీ కిరణ్ కుమార్, వీరబతిని అనిల్, సీనియర్ నాయకులు షబ్బీర్అలీ, ఉన్నారు.

## గ్రామానికి చేరుకున్న పెద్దమ్మ తల్లి



**ప్రజాపక్షం / మల్లాపూర్ :** గత పది రోజుల క్రితం మెట్పల్లిలోని పుట్టింటికి అద్దకానికి వెళ్లిన ముత్యం పేట, నీలగిరి పెద్దమ్మ తల్లి గురువారం గ్రామానికి చేరుకుంది. పోతరాజుల విన్యాసాలు నృత్యాలు వేషధారణతో డప్పు చప్పుళ్లతో అట్టహాసంగా గ్రామానికి చేర్చారు. మెట్పల్లి నుండి ముత్యంపేటతో పాటు సుదూర గ్రామాల ప్రజలు అమ్మవారితో సహా కాలినడకన నడిచి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. నాలుగు రోజుల పాటు జాతర ఉత్సవాలు గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరపనున్నారు. ఎలాంటి అవాం ఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా మల్లాపూర్ ఎస్సై రాజు ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు చేపట్టారు.

## సిపిఐ, ఎఐటియుసి ఆధ్వర్యంలో ఘనంగా మేడే దినోత్సవం



**ప్రజాపక్షం / బాన్సువాడ :** గురువారం బాన్సువాడ పట్టణంలోని సిపిఐ కార్యాలయం ముందు కార్మిక వర్గ పోరాట దినం అయిన మేడేను సిపిఐ, ఎఐటియుసి ఆధ్వర్యంలో ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిపిఐ బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జి, తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాస్ రాములు మేడే జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మిక వర్గ పోరాట ఫలితమే కార్మిక చట్టాలు అమల్లోకి వచ్చాయని, ప్రాణ త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను నేడు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను కాలరాస్తుందని విమర్శించారు. మేడే స్ఫూర్తితో కార్మిక చట్టాలను కాపాడుట కోసం కార్మికులు ఐక్యంగా ఉండి ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. ఏఐటియుసి డివిజన్ కార్యదర్శి డి. శంకర్ మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా ఉండి పోరాటాలు చేస్తేనే వారి సమస్యలు పరిష్కారమవుతాయని, పాలకులు మన సమస్యలను పట్టించుకోరని కార్మిక వర్గం ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తోటపల్లి శ్రీనివాస్, శివాజీ, రాజు, కుమార్ దేవాంగ, కుమ్మరి రాములు, కొత్త సాయిలు, గంపల సాయిలు, ఒడ్డు సాయిలు, ఒల్లెపు గంగాధర్, మొగులయ్య, హన్మాండ్లు, కృష్ణ, పోశెట్టి, నాగమణి, రావర్తి సాయిలు, పుట్టి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## కుల బహిష్కరణ చేసిన వారిపై కేసు నమోదు

**ప్రజాపక్షం/ముస్తాబాద్:** ముస్తాబాద్ మండలం చీకోడు గ్రామానికి చెందిన వల్లపు గట్టయ్య భూమి పంచాయతీ విషయంలో కుల సంఘం పెద్దమనుషుల మాట వినడం లేదని కుల బహిష్కరణ చేశారని బుధవారం గట్టయ్య స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టామని ఎస్సై గణేష్ తెలిపారు.